www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 144 | ఆదివారం 14, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




**ఎమ్మెల్సీ అభ్యర్థులు ఫిక్స్..!**

# ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..





**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు, అభ్యర్థుల ఖరారు, ఖాళీగా ఉన్న మంత్రి పదవులపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఇవాళ రాత్రి గానీ, ఆదివారం ఉదయం గానీ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఇక ఖాళీగా ఉన్న మంత్రి పదవులపైనా పార్టీ అధినాయకత్వం ఒక క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఆశావహ నేతలు.. పార్టీ ప్రకటన కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దాంతో వారు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెలసీ స్థానాలకు ఉపఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అసెంబ్లీ కార్యాలయం విడివిడిగా నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 18 వరకు నామినేషన్లను స్వీకరించనుండగా.. 19వ తేదీన నామినేష్ల పరిశీలన, 22 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. 29వ తేదీన పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు ప్రకటించనున్నారు.

**6 మంత్రి పదవులు..**

తెలంగాణలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దాంతో మంత్రి దక్కించుకునేందుకు నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సీనియర్ల నుంచి జూనియర్ ఎమ్మెల్యేల వరకు మంత్రి పదవుల కోసం లాబీయింగ్ షురూ చేశారు. మరి మంత్రి పదవులు ఎవరికి దక్కుతాయో చూడాలి.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నాడు ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని తెలిపారు.




## చంద్రబాబుతో వైఎస్ షర్మిల భేటీ..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

టీడీపీ అధినేత చంద్రబాబుతో.. ఏపీ సీఎం వైఎస్ జగన్ సోదరి, కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. 20 నిమిషాల పాటు సాగిన భేటీ ముగిసింది. ఈ సందర్భంగా చంద్రబాబు–షర్మిల పలు విషయాలపై మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించారు. ఈ భేటీ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థిగా ఉంటూ.. 2019 ఎన్నికల్లో తన అన్న జగన్ కోసం ప్రచారం చేసిన సమయంలోనూ టార్గెట్ గా ఉన్న చంద్రబాబును ఇవాళ షర్మిల కలవడం సర్వత్రా ఉత్కంఠగా మారింది. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్ నూ ఆహ్వానించారు. ఏపీ సీఎం జగన్‌తో విభేదించి తెలంగాణలో వైఎస్సార్టీపీ స్థాపించిన తర్వాత వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తూ.. ఆ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

# ఆటో కార్మికులను రోడ్డున పడేసింది..

- ప్రభుత్వం ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దు
- మారుమూల ప్రాంతాలకు బస్ సౌకర్యాలు పెంచాలి
- ఆటో కార్మికులు నిరసన చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఇప్పటికైనా న్యాయం చేయాలి
- కాంగ్రెస్ వచ్చిన వారంరోజులకే రోడ్డున పడుతామని అనుకోలేదు..
- ఎమ్మెల్యే హరీష్‌రావు



**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను రోడ్డున పడేసిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. వారికి ప్రతి నెల రూ.15 వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా డిగ్రీ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్ల ఆటల పోటీలను హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆటోకార్మికులు కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఒకరికి మంచి చేస్తూ ఇంకొకరి ఉసురు పోసుకోవద్దని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినప్పటికీ.. బస్సులు దొరక్క ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మారుమూల గ్రామాలకు మరిన్ని బస్ సౌకర్యాలు పెంచాలని తెలిపారు. ఆటో కార్మికులకు నెలకు 15వేల జీవన భృతి కల్పించాలని, లేదంటే వారు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని వెల్లడించారు. ఆటోవాలలా జీవితంలో పండుగ వాతావరణం కనుమరుగైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బాధలు గట్టెక్కుతాయని అనుకున్నారని, కానీ వచ్చిన వారం రోజులకే ఇలా రోడ్డున పడతామని అనుకోలేదంటున్నారని వ్యాఖ్యానించారు.



## పల్లెబాట పట్టిన పట్నం వాసులు

**కీలోమీటర్ల మేర రద్దీ**
**హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్**

**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వాహనాలు బారులు తీరాయి. ప్రజలు పెద్దసంఖ్యలో హైదరాబాద్ నుంచి సొంతూర్లకు పయణమవడంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. దీంతో సంస్థాన్ నారాయణపురం క్రాస్ రోడ్డుని పోలీసులు మూసివేశారు. అటువైపు వెళ్లే వాహనాలు వలిగొండ రోడ్డు వద్ద యూటర్న్ తీసుకొని వెళ్లాల్సి వస్తున్నది. అంతేకాకుండా చౌటుప్పల్ బస్టాండ్ వద్ద క్రాసింగ్ మార్గాన్ని కూడా కొద్దిసేపు మూసివేశారు. దీంతో స్థానిక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చుట్టూ తిరగాల్సి వస్తుండటంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సంక్రాతికి పట్నవాసులు పల్లె బాటపట్టడంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్ 65) వాహనాలు క్యూకట్టాయి.

## ఢిల్లీ సీఎంకు నాలుగో సారి ఈడీ నోటీసులు



వార్త 2లో

## ఈ సంక్రాంతి అందరికీ స్పెషల్



వార్త 2లో



వార్త 2లో

## మల్లికార్జున్ ఖర్గేకి కీలక భాద్యతలు..!

## కాళేశ్వరం తప్పిదాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభం

**సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్త ఆయకట్టుకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలపై చర్చించారు. జూన్ నాటికి కొత్తగా 50 వేలు, డిసెంబర్ నాటికి 4.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. నీటిపారుదల శాఖలో గత పాలకులు అప్పులు ఎక్కువ చేశారని.. అయినా అందుకు తగిన ప్రతిఫలం రాలేదన్నారు. అందుకే అవసరం మేరకు ఖర్చులు చేయాలన్నారు. కాళేశ్వరం తప్పిదాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైనట్టు చెప్పారు.





## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాల మన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవా లన్నారు.

# ఢిల్లీ సీఎంకు నాలుగోసారి ఈడీ నోటీసులు

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నాలుగోసారి నోటీసులు జారీ చేసింది. జనవరి 18వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నది. జనవరి 3వ తేదీన విచారణకు రావాలని ఈడీ ఇచ్చిన నోటీసులను కేజ్రీ తిర్కరించారు. ఆ నోటీసులు అక్రమంగా ఉన్నాయని, కేవలం తనను అరెస్టు చేసేందుకు నోటీసులు ఇచ్చినట్లు కేజ్రీ పేర్కొన్నారు. గతంలో నవంబర్ 2న, డిసెంబర్ 21వ తేదీన హాజరుకావాలని ఆదేశించారు. కానీ మూడుసార్లూ ఆయన ఈడీ నోటీసుల్ని పట్టించుకోలేదు. మద్యం విధానం కేసులో ఇప్పటికే సీబీఐ ఆయన్ను గత ఏడాది ఏప్రిల్‌లో విచారించింది. కానీ సీబీఐ మాత్రం ఆప్ నేతను నిందితుడిగా పేర్కొనలేదు. అయితే తొలిసారి ఈడీ నోటీసులు ఇచ్చిన తర్వాత.. కేజ్రీని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్ అరెస్టు అయ్యారు. ఒకవేళ కేజ్రీ అరెస్టు అయినా.. ఆయన జైలు నుంచే బాధ్యతలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మల్లికార్జున్ ఖర్గేకి కీలక భాధ్యతలు..!

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ చీఫ్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఎన్నుకున్నట్లు తెలిసింది. శనివారం 'ఇండియా' బ్లాక్ నేతలు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల కూటమికి ఎవరు నేతృత్వం వహించాలి అన్న దానిపై చర్చ జరిగింది. అయితే కాంగ్రెస్‌కు చెందిన నేత ఒకరు కూటమి కన్వీనర్ పదవిని చేపట్టాలని రేస్‌లో ఉన్న బీహార్ సీఎం నితీశ్ కుమార్ సూచించారు. దీంతో 'ఇండియా' బ్లాక్ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఎన్నుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే అధికారికంగా ఇంకా నిర్ధారణ కాలేదు. కాగా, శనివారం నాటి వర్చువల్ సమావేశంలో పలు అంశాలపై కూటమి నేతలు చర్చించారు. ప్రధానంగా త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపిణీ, బీజేపీని ఓడించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడుకున్నారు. అలాగే జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర, ప్రతిపక్షాలు అందులో పాల్గొనే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.

# ఈ సంక్రాంతి అందరికీ స్పెషల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



గవర్నర్ తమిళి సై తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తున్నా నన్నారు. ఈ సంక్రాంతి అందరికీ స్పెషల్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబట్టి అందరికీ ప్రత్యేకమేనన్నారు. రామ్ మందిర్ పాటను తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నామన్నారు. ఢిల్లీ వెళ్తున్నామని సంక్రాంతి పండుగ వేడుకల కోసం వెళ్తున్నామన్నారు. ఢిల్లీ పర్యటన రాజకీయ పర్యటన కాదని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు.

# ఆస్తి కోసం అన్ననే హత్య



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆస్తి కోసం అన్ననే హత్య తమ్ముడు సహకరించిన మరొకరిని అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ రూరల్ సీఐ ఎం. సత్యనారాయణ విలేఖరులకు శనివారం సాయంత్రం తెలిపారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో పట్టేటి నాగయ్యను గత డిసెంబర్ 27 రాత్రి 9 గంటలకు తమ్ముడు పట్టేటి శ్రీను అతని స్నేహితుడు అవంతిపురంకు చెందిన ఈర్ల మల్లేష్, పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన సతీష్ లకు డబ్బులు ఇస్తానని ఆశ చూపి పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా కొట్టి చనిపోయాడనుకుని పారి పోయారని తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ అతన్ని హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తర్శలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 2న మరణించాడని తెలిపారు. హత్య చేశాడని ఆయన తెలిపారు. అవంతిపురం గ్రామంలో నిందితులు పట్టేటి శ్రీను, ఈర్ల మల్లేష్ లను అరెస్టు చేశామని తెలిపారు. అరెస్టు అయినా నిందితులిద్దరి నుండి హత్యకు వాడిన పైప్ రాడ్డును స్వాదీనం చేసుకుని కోర్టులో ఇద్దరిని హాజరు పరచగా జ్యూడిషియల్ కస్టడీకి జెఎఫ్సీఎం ఆదేశించారు. నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐ నర్సింహులు, కానిస్టేబుల్ బి. శ్రీనివాస్ లను డీఎస్పీ వెంకటగిరి అభినందించారు.

# ఏపీలో శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ఏపీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాలపై వైసీపీ, టీడీపీ-జనసేన కూటమి ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. ఈ క్రమంలో కీలక నేతలకు గాలం వేస్తున్నాయి. కుల సమీకరణాలు ఆధారంగా పావులు కదుపుతున్నాయి. ఈ నేపథ్యంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చుట్టూ నేతలు చక్కర్లు కొడుతున్నారు. కొంతకాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న ముద్రగడ తొలుత వైసీపీలో చేరతారనే ప్రచారం జరిగింది.

# చంద్రబాబు, పవన్ వరుస భేటీలు

## పార్టీల్లోకి పలువురు నేతల చేరికలు!!

## పండగ తర్వాత ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసే ఆలోచన

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

మార్పు.. రెండక్షరాలే కానీ ఇప్పుడు ఆ పదం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది. ఆ గట్టున కూడా మార్పు మాట రాజకీయాల్లో కొత్తబాట వేస్తోంది. వైనాట్ 175 టార్గెట్‌గా అధికార వైసీపీ అభ్యర్థుల మార్పు ప్రక్రియ అల్రెడీ పట్టాలెక్కింది. ఇక టీడీపీ -జనసేన మధ్య సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులో భాగంగా చేర్పు కోసం ఎక్కడెక్కడ మార్పులుంటాయన్న చర్చ మొదలైంది. వాటి సంగతి ఎలా వున్నా.. మార్పే లక్ష్యం..పొత్తే మార్గం అంటూ టీడీపీ-జనసేన ఒక్కటిగా ఒకే వేదికపై వచ్చాయి. ఇప్పటికే 50కి పైగా స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను ప్రకటించింది. అటు ప్రచారంలోనూ స్పీడ్ పెంచేలా జనవరి 25 నుంచి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించేలా సీఎం జగన్ షెడ్యూల్ ఫిక్స్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కార్యాచరణ వేగవంతమైంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో.. మేనిఫెస్టో ఫైనల్ చేయడంతో పాటు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. పార్టీల్లోకి పలువురు నేతల చేరికల నేపథ్యంలో చంద్రబాబు, పవన్ వరుసగా భేటీ అవుతున్నారు. తాజాగా మరోసారి వీళ్లిద్దరి భేటీ కాబోతున్నారు. ఎల్లుండి లేదంటే పండగ తర్వాత ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు చంద్రబాబు. అమరావతిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగే భోగి వేడుకల్లో చంద్రబాబుతోపాటు జనసేనా అధ్యక్షులు పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు మందడంలోని గోల్డెన్ రూల్ స్కూల్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వినూత్న రీతిలో భోగి పండుగను జరుపుకోవాలని రెండు పార్టీ అధినేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజా వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో వేసి నేతలు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ రాత్రికి చంద్రబాబు నివాసానికి పవన్ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ డిన్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. దాదాపు రెండు గంటల సేపు వీరు చర్చలు జరిపే అవకాశం ఉంది. సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా వీరు చర్చించనున్నారు. ఎవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి? ఎవరెవరు ఎక్కడెక్కడ పోటీ చేయాలి? అనే విషయంపై చర్చలు జరుపనున్నట్లు సమాచారం. అయితే తెలుగుదేశం పార్టీ తన తొలి జాబితాను సంక్రాంతి రోజున విడుదల చేయాలని భావిస్తున్న తరుణంలో ఈ డిన్నర్ మీటింగ్ ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు 20 నుంచి 25 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేయడానికి టీడీపీ సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి అభ్యర్థులు ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఎటువంటి వివాదాలు లేని, జనసేన కోరుకోని నియోజకవర్గాలను మాత్రమే ఎంపిక చేసి అభ్యర్థులను ప్రకటిస్తారని సమాచారం. కుప్పం నియోజకవర్గం నుంచి చంద్రబాబు నాయుడు, టెక్కలి నుంచి అచ్చెనాయుడు, మంగళగిరి నుంచి నారా లోకేష్ వంటి పేర్లు తొలి జాబితాలో ఉండే అవకాశముందని తెలుస్తోంది. ఇక జనసేనతో సీట్ల సర్దుబాటు, షెడ్యూల్ విడుదలైన తర్వాత ఫిబ్రవరిలో జాబితాలు వెలువడే అవకాశముందని సమాచారం.

# నూతన పారిశ్రామిక కారిడార్లు

## జాతీయ చేనేత కేంద్రం ఏర్పాటు

## కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌లో సిఎం రేవంత్ చర్చలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతాయన్నారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. బ్రౌన్‌ఫీల్డ్ నుంచి గ్రీన్ ఫీల్డ్‌కు మార్చితే పార్క్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ. 300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ టెక్స్ టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రం, రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# భోగి రోజున రేగిపళ్ళును ఎందుకు పోస్తారు?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సందడి మొదలైంది. మూడు రోజుల పాటు ప్రతి ఇంట సంబరాలు అంబరాన్ని తాకుతాయి. మొదటి రోజు జరుపుకునే భోగి పండగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది భోగి మంటలు, భోగి పళ్లు. చిన్న పిల్లలకు పేరంటం చేసి.. నెత్తి మీద రేగుపళ్లను పోస్తారు. ఈ రేగుపళ్లు భోగి రోజున భోగిపళ్లుగా మారిపోతాయి. అయితే చిన్న పిల్లలకు భోగి రోజున రేగుపళ్లని పోయడంలో అంతరార్థం ఏమిటి? దీని వెనుక ఉన్న ఆధ్యాత్మిక రీజన్ శాస్త్రీయ కోణం ఏమిటి ఈ రోజు తెలుసుకుందాం.. ఎవరి ఇంట్లోనైనా ఐదేళ్ల లోపు చిన్న పిల్లలు ఉంటే వారి ఇంట్లో భోగి రోజు సాయంత్రం సందడే సందడి. ఇంటి ఇరుగు పొరుగువారికి స్నేహితులను పిలిచి చిన్న పిల్లలకు భోగి పళ్లను పోస్తారు. ఈ సమయంలో చిన్న పిల్లలను సాక్షాత్తు శ్రీమన్నారాయణుడినిగా భావిస్తారు. ఎందుకంటే రేగిపళ్ళను సంస్కృతంలో బదరీఫలం అంటారు. బదరీశుడు అంటే శ్రీ మహా విష్ణువు. రేగి పళ్లలో చామంతి, బంతి పువ్వు రేకులతోపాటు, చిల్లర నాణేలు కలిపి భోగి పళ్లు సిద్ధం చేస్తారు. తర్వాత వీటిని చిన్నారుల తల చుట్టూ మూడు సార్లు తిప్పి దిష్టి తీసి తలపై పోసి.. అక్షతలతో దీవిస్తారు. ఇలా చేయడం వలన తమ పిల్లలపై విష్ణువు అనుగ్రహం ఉంటుందని విశ్వాసం. అంతేకాదు తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుందట.. ఇలా భోగి పండ్లను పోస్తే పిల్లలు జ్ఞానవంతులవుతారని పెద్దల విశ్వాసం. సంక్రాంతి నాటికి అందుబాటులోకి వచ్చే ఈ రేగు పళ్లు రుచికి పుల్లపుల్లగా ఉంటాయి. అంతేకాదు సకల ఆరోగ్యాలనూ అందించే ఔషధి గుణాలతో నిండి ఉంటాయి. ఈ భోగి పళ్లను ఐదేళ్లలోపు పిల్లలకి పోస్తారు. ఈ సమయంలో పిల్లల్లో రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అంతేకాదు ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ చాలా బలహీనంగా ఉంటాయి. కనుక ఈ వయసు పిల్లలకు రేగుపళ్లు ఒక ఔషధం అని విశ్వాసం. వీటిలో 'సి'విటమిన్ చాలా ఎక్కువ. కనుక రోగనిరోధకశక్తిని పెంచుతుంది. అంతేకాదు జీర్ణసంబంధమైన వ్యాధులతో పాటు ఉదరసంబంధ ఇబ్బందుల నుంచి ఉపశమనం కూడా ఇస్తాయట. ఇక బంతిపూల రెక్కలు క్రిమి సంహారిణి. బంతి పువ్వులు చర్మ సంరక్షణ గుణం కలిగి ఉన్నాయి. ఎటువంటి చర్మసంబంధమైన వ్యాధినుంచైనా ఉపశమనం కలిగించే గుణం ఈ పువ్వుల సొంతం. కనుక మన పెద్దలు చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు ఇలా భోగి పళ్లు పొసే సాంప్రదాయం పెట్టి ఉండవచ్చు.



# పీఓకేలో పర్యటించిన బ్రిటిష్ రాయబారి

## తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన భారత్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాకిస్తాన్‌లో బ్రిటన్ రాయబారిగా ఉన్న జేన్ మారియట్ ఇటీవల పాక్ ఆక్రమిత్ కాశ్మీర్(పీఓకే)లో పర్యటించడం వివాదాస్పదమైంది. పాకిస్థాన్‌లోని %ఖఖ% హైకమిషనర్ జేన్ మారియట్ జనవరి 10న మీర్పూర్‌ను సందర్శించారు. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె పర్యటన "అత్యంత అభ్యంతరకరం.. భారత సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భంగ కలిగించే చర్య" అంటూ భారత విదేశాంగ శాఖ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ ఉల్లంఘనపై విదేశాంగా కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా భారతదేశంలోని బ్రిటిష్ హైకమిషన్‌కి తీవ్ర నిరసన తెలిపినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగం ఉన్నాయి, ఎప్పుడూ ఉంటాయని ప్రకటనలో పేర్కొంది. ఇటీవల పీఓకేని సందర్శించిన పాక్ లోని బ్రిటిష్ రాయబారి జేన్ మారియట్ ఎక్స్(ట్విట్టర్)లో ఆ ఫోటోలను షేర్ చేశారు. బ్రిటీష్ పాకిస్తానీ మూలాల్లో 70 శాతం మీర్పూర్ నుంచి వచ్చినట్లు తెలిపారు. " మీర్పూర్ నుంచి సలామ్, యూకే-పాకిస్తాన్ ప్రజల మధ్య ఉన్న బంధం.. 70 శాతం బ్రిటిష్ పాకిస్తానీ మూలాలు మీర్పూర్ నుంచి వచ్చాయి. ప్రవాసుల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయడం చాలా కీలకం" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యలు సిగ్గు చేటని భారత నెటిజన్లు మండిపడుతున్నారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని యూకే ప్రధాని రిషి సునాక్‌ని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు ముందు అక్టోబర్ 2023లో పాకిస్తాన్ లోని అమెరికా రాయబారి డేవిడ్ బ్లోమ్ కూడా ఇలాగే పీఓకేలోని గిల్గిట్-బాల్టిస్తాన్ సందర్శించడం వివాదాస్పదమైంది. పీఓకే భారత్‌లో అంతర్భాగమని మన దేశం చెప్పింది.

# నాలుగేళ్ల తరవాత భీమవరానికి రఘురామ

## సంక్రాంతి సంబరాల కోసం ససొంతగడ్డకు రాక

## పూలవర్షం కురిపించిన అభిమానులు

భీమవరం, రాబోయే ఎన్నికల్లో తాను టీడీపీ – జనసేన పార్టీల తరపునే పోటీకి సిద్ధంగా ఉన్నానని వైసీపీ రెబల్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. నాలుగేళ్ల అనంతరం శనివారం నాడు భీమవరానికి రఘురామ వచ్చారు. ఢిల్లీ నుంచి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఆయనకు ఎయిర్‌పోర్టులో అభిమానులు భారీ స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్ మధ్య భీమవరానికి చేరుకున్నారు. రఘురామపై అడుగడుగునా అభిమానులు పూలవర్షం కురిపించారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రఘురామ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం రఘురామ మాట్లాడుతూ.. 'భీమవరం రావడం చాలా ఆనందంగా ఉంది. నాలుగేళ్ల అనంతరం ఇక్కడికి వచ్చాను. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాకు ఎంతగానో సహకరించారు. మా నాన్నమ్మ చనిపోయినప్పుడు కూడా నేను మా ఊరు రాలేదు.. ఈ విషయం నన్ను ఎంతగానో బాధించింది' అని ఎంపీ రఘురామ తెలిపారు. 'దేవతలు ఎంత శక్తివంతం అయినా దుష్టశక్తులను అంతం చేయాలంటే త్రిమూర్తులు అవసరం పడింది. నేను అవకాశవాదిని కాదు. వైసీపీ అయిదేళ్లు అధికారంలో ఉంటుందని నాకు తెలుసు.. అయినా వైసీపీ వచ్చిన నాలుగు నెలల్లోనే వారి తీరు నచ్చక బయటకు వచ్చాను. అమరావతి రాజధాని నిర్ణయంపై సీఎం జగన్ మాట మార్చారు. అందుకే నా నిర్ణయం మార్చుకుని బయటకు వచ్చాను. నాపై కేసులకు సంబంధించి నేను వేసిన పిటీషన్‌పై జనవరి 25వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో హియరింగ్ జరిగే అవకాశం ఉంది. నా స్థాయిలో నేను పోరాటం
చేస్తున్నానని... తన తరపున లాయర్లు ప్రయత్నాలు చేస్తున్నారు' అని ఎంపీ రఘురామ పేర్కొన్నారు.

# సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై చంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవి రెడ్డి కమల సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

సంక్రాంతి సంబారాల్లో బాగంగా శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని రెడ్డి బ్రదర్స్ గల్లీ నందు నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీ, కైట్ ఫెస్టివల్ నందు ముఖ్య అతిధులుగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, ముచ్చట గొలుపు గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు ,పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది. మహిళలు ఎంతో ఉత్సహంగా పంతగులు ఎగురవేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు



పాడతారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు ,రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి,గండి సన్నీ, ప్రకాష్ రెడ్డి,శైలజ, యదా



శంకర్,విక్కీ, శశిధర్, విజయ లక్ష్మీ,ఆదిలక్ష్మి, ప్రమీల,ఉష, పరమేశ్వరి, సుధీర్, ప్రదీప్,వర్షిత్ ,కళ్యాణ్ మరియు మహిళలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న సంస్థ చేర్మేన్ కొండా విజయ్ కుమార్ కు అభినందనలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ప్రతీ శనివారం ఎంతోమంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేస్తున్నటువంటి హెూప్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొండా విజయ్ మహెూన్నతమైన మానవత్వ విలువలున్న వ్యక్తి అని అన్నదానం తో పాటూ విద్యా , వైద్యం, వివాహం లాంటి కార్యక్రమాలకు విరివిగా సహాయం చేసే విశిష్ట వ్యక్తిత్వం గల కొండా విజయ్ కుమార్ ను శనివారం రోజు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి



సత్కరించి వారు చేస్తున్న మంచి పనిని అభినందించిన రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్.

## కార్పొరేటర్ కవిత ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్ తండ్రి ఇటీవల మరణించగా ఈ రోజు వారి తండ్రి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండ జిల్లా లోని పబ్లిక్ గార్డెన్ లో నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజీమ్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కమిటిని ఎన్నుకోవడం జరిగింది. దీనిలో హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా మునిగల అనిల్ ని, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకటేశ్, జిల్లా కొశదికారి మడికొండ రవి,ముఖ్య సలహాదారులు చెదలవాడ లక్ష్మినారాయణ, ఖాజా పాషా,మహిళ కార్యాదర్శి రావుల రజినీ,కీర్తి చంద్రకళ, ఉపాధ్యక్షులు ఆకులపెల్లి రమేశ్,మందపురి అశోక్, సహాయ కార్యదర్శి వేల్పూల ప్రభాకర్,పెండ్యాల నాగరాజు, ప్రచార కార్యదర్శి బత్తిని గోపి ఎండి అఫ్జల్,కార్యవర్గ సభ్యులు నన్నబోయిన రవి,యాటాకాల కోటేశ్వర్,వడ్డెపెల్లి రాజు, వెలిగేటి సురేందర్,బొమ్మతి రాహుల్,బిర్రు హైమవతి ,పెండ్యాల సాగర్,బధవత్ బాలాజి ను ఎన్నుకొన్నారు.

## భక్త రామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో నాచేపల్లిలో ముగ్గుల పోటీలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

భక్త రామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలను సోసైటీ అధ్యక్షులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంతూర్ సౌజన్య ముగ్గుల పోటీలు నిర్వహించి మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి కన్సోలేషన్ బహుమతులు పాల్గొన్న వాళ్లందరికీ బహుమతులు అందజేశారు. 50 మంది మహిళలు ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి యలమద్ది లెనిన్ కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్ మచ్చ రఘుపతి గెల్లా జగన్మోహన్ రావు వెంకటరమణ గుప్తా పొనగాని శ్రీనివాస్ గణపతి వల్లంచెట్ల భాస్కరరావు పచ్చా తిరుపతయ్య దేవి ప్రసాద్ మచ్చ రేణుక పిర్లెస్ చారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

మాడుగుల పల్లి మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ గారు పాల్గొని దేశంలో నిరుద్యోగం ఆకలి పేదరికం పెరిగి పేదవారు మరి పేదవారుగా సంపన్నులు అధిక సంపన్నులుగా తయారవుతున్నారు ఈ నిరుద్యోగం పేదరికంపై యువకుల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే సంఘం డివైఎఫ్ఐ దేశంలో మతం కులం ఆధారంగా రాజకీయాలు నడపడం జరుగుతోంది మత విద్వేషాలు రెచ్చగొట్టి పరిపాలన చేస్తా ఉంది కేంద్ర ప్రభుత్వం ఈ మతానికి కులానికి వ్యతిరేకంగా



ఎప్పటికప్పుడు యువకులను యువతను విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేస్తూ వారి పక్షాన నిలబడి కొట్లాడే సంఘం భారతదేశంలో అత్యధిక సభ్యత్వం గల సంఘంగా డివైఎఫ్ఐ ఉన్నది ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దర్శనం పూలమ్మ,రెండవ బహుమతి మానస, మూడవ బహుమతి పుల్లెంల ప్రనూష,నాలుగో బహుమతి అప్పల వసంత,గెలుచుకోవడం జరిగింది అంతేకాకుండా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్లేట్లు బాక్సులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, రైతు సంఘం మండల నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డి,లక్కి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి వాసుదేవరావు సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి









**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణానికి చెందిన మాజీ జిల్లా పంచాయతీ ఆఫీసర్ కొండపల్లి వాసుదేవరావు సంవత్సరీక వర్ధంతి కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పంచాయతీ ఆఫీసర్ గా ఎన్నో సేవలందించారని కాంగ్రెస్ పార్టీలో ఒక కార్యకర్తగా నాయకుడిగా పార్టీకి ఎన్నో సేవలందించారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొండపల్లి ప్రసన్న సంతోష్ కుమార్ భార్య సావిత్రి కూతురు స్వప్న శ్రీకాంత్ నూనె సులోచన కణగాల వెంకటరామయ్య నారపరాజు సుగుణాకర్ అంబటికర శ్రీనివాస్ ఎస్కే షమ్మీ పోరళ్ళ ఉమా సత్యనారాయణ

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణి

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి**

మండలం మండల కేంద్రంలో మాడుగుల పల్లి గ్రామంలో శనివారం అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. ఈ నెల 22వ తేదినప్రధాన మంత్రినరేంద్రమోడీచేతులమీదుగాఅయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డప్పు చప్పుడులతో, పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణి చేశారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠనుపురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలు వెలిగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు చిలుముల వెంకట్ రెడ్డి ,నర్సిరెడ్డి,కొండయ్య,కోడూరు శీను,తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

### ఎస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ పూర్వ విద్యార్థి సంఘం డిమాండ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం లో ప్రభుత్వ యూనివర్సిటీ ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఎస్ఆర్ అండ్ బిజీయన్ఆర్ ప్రభుత్వ డిగ్రి కళశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమల రావు అద్యక్షతన పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. తమ సంఘం విజ్ఞాపన మేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో యూనివర్సిటీ ఏర్పాటు ను చేర్చింది. కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఈ విద్యాసంవత్సరం నుండి ఖమ్మం లో ప్రభుత్వ యూనివర్సిటీ ని ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. ఇల్లెందు రోడ్డు కు భూమి విరాళ దాత గెంటేల నారాయణరావు మార్గంగా నామకరణం చేయాలని ఆయన సమకూర్చిన భూమి లో లా కళాశాల ఏర్పాటు చేస్తే ఆయన పేరునే ఏర్పాటు చేయాలని ఇల్లెందు క్రాస్ రోడ్ లకారం ట్యాంక్ బండ్ పై గెంటేల నారాయణరావు విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఎస్ ఆర్ అండ్ బిజీయన్ఆర్ పూర్వ విద్యార్థుల గెట్ టూ గెదర్ త్వరలో ఏర్పాటు చేసి కళాశాల లో చదివిన పూర్వ విద్యార్థి ప్రముఖుల అనుభూతి ప్రేరణపై ఒకపుస్తకం విద్యా విజ్ఞాన మహాదాత గెంటేల నారాయణరావు బయోగ్రఫీ ని చరిత్ర లో నిలిచి పోయోలా తయారు చేసి జిల్లా మంత్రులు ప్రముఖుల చేత ఆవిష్కరింప చేయాలని సంఘం తీర్మానం చేసింది. ఈసమావేశంలో పూర్వ విద్యార్థి సంఘం ప్రదాన కార్యదర్శి వి.ఆనంద్ కుమార్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి వెంకటేశ్వరరావు విడిఓ కోశాధికారి యస్ మణి భూషనాచారి కార్య దర్శి సయ్యద్ ఇస్మాయిల్ కార్యవర్గం సభ్యులు ఆలేటి శ్రీనివాస్ రావు తదితరులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించడం, తగ్గించడం ప్రధాన లక్ష్యం - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.

### ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక కార్యచరణ అవలంబన.

### జిల్లా వ్యాప్తంగా మత్తుపదార్థాల నిర్మూలన, మహిళల భద్రత అంశాలపై చర్చ.

### పోలీసు అధికారులతో క్యాంపు కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

ఆదిలాబాద్ జిల్లా నందు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అవలంబించబోతున్నట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఈరోజు ఉదయం స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అధ్యక్షతన జిల్లా పోలీసులు అధికారులు అందరికీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో గతంలో జరిగిన ఆర్థిక నేరాలు కనుగొనడంలో మరియు తగ్గించడానికి సరైన పద్ధతిలో పరిశోధన నిర్వహించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని త్వరితగతిన నేరస్తులను పట్టుకునే విధంగా తమ కార్యచరణలను అవలంబించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని, ప్రధానంగా మారుమూల ప్రాంతాలలో గంజాయి పండిస్తే చర్యలు తప్పవని అవగాహనను కల్పిస్తూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని వాటిని నిర్వహించే వారిని పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో జరిగిన ప్రధాన శాంతి భద్రతలు, తదితర సమస్యలపై సిబ్బందితో చర్చించడం జరిగింది. పోలీసు వ్యవస్థ ఒక ఉన్నతమైన వ్యవస్థ అని పేర్కొంటూ పోలీస్ స్టేషన్లోకి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో నందు పరిశుభ్రతను పాటిస్తూ 5ఎస్ విధానాన్ని అవలంబించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలను సైబర్ నేరాలు పట్ల అవగాహనను కల్పిస్తూ, సైబర్ నేరగాళ్లు



అవలంబిస్తున్న నూతన విధానాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, పోతారం శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ జి, సిఐలు కే సత్యనారాయణ, అశోక్, ఐ సైదారావు, ప్రేమ్ కుమార్, భీమేష్, చంద్రశేఖర్, కోళ్ల నరేష్ కుమార్, జే కృష్ణమూర్తి, రామకృష్ణ, శ్రీనివాస్, ప్రణయ్ కుమార్, జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# స్టంట్ మాస్టర్లదే హవా



కాలం మారుతున్నది. అంతకన్నా వేగంగా రాజకీయం మారుతున్నది. అయితే మార్పు అనేది గతం కన్నా మరింత మెరుగైనదిగా ఉండాలె. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడొస్తున్న మార్పు తిరోగమనం వైపు వేగంగా పరుగెడుతున్నది. తప్పును ఒప్పు చేస్తున్నది. ఒప్పును తప్పు చేస్తున్నది. పని చేసినవాళ్లు పక్కకుపోతున్నారు. పనికిమాలిన వాళ్లు పనివంతులవుతున్నారు. ప్రచారం చేసుకునేవాళ్లు హీరోలు అయిపోతున్నారు. అవును.. ఇప్పుడు నడుస్తున్న నయా ట్రెండ్ అదే. మరీ ముఖ్యంగా రాజకీయాల్లో ఇదే సూపర్, డూపర్ హిట్ ఫార్ములా. పాపం.. ఈ ఫార్ములా కేసీఆర్‌కు పెద్దగా తెలియదు.ఇప్పుడంతా పీఆర్ స్టంట్‌లదే హవా. అది సాధారణ వ్యక్తి అయినా సరే, రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా సరే. ఎంత పీఆర్ స్టంట్స్ చేస్తే అంత ఫాలోయింగ్. జస్ట్ సీఎం కాన్వాయ్ వెళ్తుంటే మధ్యలో ఆపి ఓ ఇద్దరితో మాట్లాడాలె. వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చెయ్యాలె. ప్రజల నుంచి ఓ రెండు అప్లికేషన్లు తీసుకోవాలె. గంతే. దీన్నే ప్రజా పరిపాలన అని డప్పు కొట్టుకోవాలె. కాన్వాయ్‌లో వెహికల్ తగ్గించిన అని చెప్పాలె.

దుబారా చేయను అనాలె. కొంతమంది మేధావులతో ప్రజలకు సీఎం అందుబాటులో ఉంటే చాలు, మొత్తం సమస్యలన్నీ అబ్రకదబ్రా అన్నట్టు మాయమైపోతాయని ప్రచారం చేయించాలె. ఇవన్నీ చేస్తే చాలు దేశం గర్వించదగిన సీఎం అయిపోవచ్చు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇవన్నీ తెలువవు. అందుకే సీఎం అంటే పబ్లిసిటీ కాదు. ప్రజల జీవితాలను మార్చటమని భావించారు. ఆ దిశగానే నిరంతరం కృషిచేశారు. ఈ క్రమంలో పీఆర్ స్టంట్స్ అనే కొత్త ట్రెండ్ వచ్చిందని గుర్తించలేకపోయారు. సీఎం పదవిని తెలంగాణ రూపురేఖలు మార్చేందుకు వాడాలని కంకణం కట్టుకున్నారు. గతంలో ఏ సీఎం కూడా చేయలేని, అసాధ్యమనుకున్న పనులను చేసి చూపించారు. అట్ల చేశారు కాబట్టే నల్గొండలో ఫ్లోరోసిస్ బాధ తప్పింది. 24 గంటల కరెంట్, రైతులకు ఉచిత కరెంట్.. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేనన్ని పనులు. ఏవి చేసినా ఇవి గతంలో చాలామందికి సాధ్యం కాని పనులే. అందుకే తెలంగాణ దేశానికి రోల్ మోడలైంది.

కానీ, కేసీఆర్ మీద ఫేక్ ప్రచారాల దండయాత్ర సాగింది. ఎందుకంటే రూ.2లకే కిలో బియ్యం ఇచ్చిన ఎన్టీఆర్ తెలుగువాళ్లంతా గర్వించే నాయకుడయ్యారు. 108 తెచ్చిన వైఎస్ మహానేత అయ్యారు. మరి వీరికంటే పది రెట్లు ఎక్కువ పనులు చేసిన కేసీఆర్‌ను ఎక్కడ నిలబెట్టాలి? ఇటీవల కామారెడ్డి ఎమ్మెల్యే కొన్ని యూట్యూబ్ ఛానెళ్లతో మాట్లాడుతూ అప్పుడెప్పుడో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు తన వద్దకు వచ్చిన ఓ రైతు కూతురి పెండ్లి కోసం లక్ష రూపాయలు ఇచ్చాడని గొప్పగా చెప్పారు. ఒక్క రైతు కూతురు పెండ్లికి లక్ష సాయం చేస్తే అంత గొప్ప అయితే లక్షలాది మంది పేద తల్లిదండ్రుల ఆడబిడ్డల పెండ్లిళ్లకు లక్షలాది రూపాయలను కల్యాణలక్ష్మి పేరుతో ఇచ్చిన కేసీఆర్ ఇంకెంత గొప్ప నేత. రూ.లక్ష పలికే భూమి రూ.20 లక్షలు అయ్యేలా చేసిన కేసీఆర్‌ను ఏ నేతతో పోల్చుదాం. ఒక్కటా, రెండా ఏ పని చేసినా మొత్తం రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చేయటమే కేసీఆర్ చేసిన తప్పా?నిజంగా కేసీఆర్ చేసిన పనుల్లో 50 శాతమైనా ఎన్టీఆర్, వైఎస్ చేసి ఉంటే ఎంత గొప్ప నేతలుగా ప్రచారం చేసుకునేవారో ఒక్కసారి ఊహించుకోండి. మరెందుకు కేసీఆర్‌కు ఆ స్థాయి ప్రచారం రాలేదు. పైగా తన చిత్తశుద్ధిని, సంకల్పాన్ని ప్రశ్నించేలా దాడి ఎందుకు? అంటే మీడియాలో ఓ వర్గమంతా కేసీఆర్ అంటే ద్వేషాన్ని పెంచుకున్నది. దీనికితోడు కొంతమంది కేసీఆర్ వ్యతిరేకులు వారికి తోడయ్యారు. వీళ్లంతా తాము చెప్పినట్టు కాకుండా కేసీఆర్ తన సొంత విజన్‌తో పనిచేస్తుండటాన్ని తట్టుకోలేపోయారు. అందుకే కోడిగుడ్డు మీద ఈకలు పీకటం షురూ చేశారు. చేసిన గొప్ప పనులపైనే దుష్ప్రచారం షురూ చేశారు.కేసీఆర్ పీఆర్ స్టంట్స్ అంటేనే దూరముండేవారు. ప్రజలు అభివృద్ధిని, పనిచేసే నాయకులనే నమ్ముతారు గానీ, ఈ స్టంట్లను కాదనేవారు. కానీ, మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలలో పీఆర్ స్టంట్స్ చాలా ప్రభావం చూపుతాయన్న విషయం తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో పీఆర్ స్టంట్స్‌పైనే ఎక్కువ ఆధారపడుతున్నది. ఈ లెక్కన కేసీఆర్ చేసిన పనులకు ఇప్పుడు కొందరు చేస్తున్న పీఆర్ స్టంట్స్‌ను నాడు యాడ్ చేసి ఉంటే నిస్సందేహంగా కేసీఆర్ ఓ దేవుడయ్యేవారు.


## కన్నీళ్లొస్తున్నాయ్..

### 4 నెలల గరిష్ఠానికి ధరల సూచీ

### డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.69 శాతం

మళ్లీ కొండెక్కిన కూరగాయలు వినియోగ ధరల సూచీలో ప్రధానభాగమైన ఆహార పదార్థాల ధరలు 2023 డిసెంబర్‌లో అంతక్రితం ఏడాది ఇదేనెలతో పోలిస్తే 9.53 శాతం పెరిగాయి. నవంబర్ నెలలో మొత్తంగా ఆహారోత్పత్తుల పెరుగుదల 8.7 శాతంకాగా, 2022 డిసెంబర్‌లో 4.9 శాతం. సమీక్షా నెలలో ఫుడ్ బాస్కెట్‌లోని కూరగాయల ధరలు భారీగా 27.64 శాతం ఎగిసాయి. పప్పు దినుసుల ధరలు 20.73 శాతం, మసాలా దినుసుల ధరలు 19.69 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు వంటనూనెల ద్రవ్యోల్బణం మాత్రం 14.96 శాతం తగ్గింది.

: కొద్దికాలంపాటు ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. 2023 డిసెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్టానికి చేరింది. ప్రధానంగా ఆహారోత్పత్తుల ధరలు పెరుగుదల ఇందుకు కారణం. వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా లెక్కించే రిటైల్ ద్రవ్యోల్బణం నవంబర్



నెలలో 5.55 శాతంకాగా, 2022లో ఇదే నెలలో ఇది 5.72 శాతం. 2023 ఆగస్టు నెలలో 6.83 శాతానికి పెరిగిన తర్వాత మళ్లీ ఇంత గరిష్ఠస్థాయిలో నమోదుకావడం డిసెంబర్ నెలలోనే. జాతీయ గణాంకాల శాఖ శుక్రవారం విడుదల చేసిన వివరాల ప్రకారం పట్టణ ప్రాంతాలకంటే గ్రామాల్లో అధికంగా ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో 5.93 శాతం, పట్టణాల్లో 5.56 శాతం చొప్పున ధరలు పెరిగాయి. వడ్డీ రేట్లను రిజర్వ్‌బ్యాంక్ తగ్గించాలంటే రిటైల్ ద్రవ్యోల్బణం నిర్దేశిత 2-4 శాతం శ్రేణిలోకి దిగిరావాల్సి ఉన్నది.

# మార్కెట్ కిర్రాక్ షో

### ఆల్‌టైమ్ హై రికార్డులతో హొరెత్తించిన ఇండెక్స్‌లు

### మదుపరులను ఆకట్టుకున్న ఐటీ షేర్లు

### సెన్సెక్స్ 847, నిఫ్టీ 247 పాయింట్లు వృద్ధి

### రూ.373 లక్షల కోట్లకు మదుపరుల సంపద

ఐటీ షేర్ల ర్యాలీతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను సంతరించుకున్నాయి.మదుపరులు పెట్టుబడులకు పెద్దపీట వేయడంతో సూచీలు సరికొత్త స్థాయికి చేరాయి. ఆల్‌టైమ్ హై రికార్డుల్ని నెలకొల్పాయి. బీఎస్ఈలో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ.373 లక్షల కోట్లను తాకింది. గత నాలుగు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.7 లక్షల కోట్లదాకా ఎగిసింది మరి.

ఉదయం మొదలు.. మధ్యాహ్నం ముగిసేదాకా దేశీయ స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్ శుక్రవారం అదిరిపోయింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 1 శాతానికిపైగా పుంజుకుని ఆల్‌టైమ్ హై రికార్డులతో హొరెత్తించాయి. మదుపరులను ఐటీ షేర్లు విపరీతంగా ఆకట్టుకున్నాయి. అంచనాలకు తగ్గట్టుగా టీసీఎస్, ఇన్ఫోసిస్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు ఉండటంతో పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 847.27 పాయింట్లు లేదా 1.18 శాతం ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 72,568.45 వద్ద నిలిచింది. నిఫ్టీ సైతం 247.35 పాయింట్లు లేదా 1.14 శాతం ఎగబాకి 21,894.55 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 999.78 పాయింట్లు, నిఫ్టీ 281.05 పాయింట్లు పెరిగాయి. దీంతో నయా ఇంట్రా-డే హై రికార్డులు నమోదయ్యాయి. తొలిసారిగా అటు సెన్సెక్స్ 72,720.96 స్థాయికి, ఇటు నిఫ్టీ 21,928.25 స్థాయికి చేరాయి. ఇక ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 542.3 పాయింట్లు, నిఫ్టీ 183.75 పాయింట్లు పెరిగాయి.

#### టీసీఎస్, ఇన్ఫోసిస్‌లకు జోష్

శుక్రవారం జరిగిన స్టాక్స్ ర్యాలీలో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు కీలకంగా నిలిచాయి. టీసీఎస్ షేర్ విలువ 3.89 శాతం పెరిగి బీఎస్ఈలో రూ.3,881.70 వద్దకు చేరింది. ఇంట్రా-డేలో 4.53 శాతం ఎగబాకి రూ.3,905.75ను తాకడం విశేషం. ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.53,239.2 కోట్లు ఎగిసి రూ.14,20,333.97 కోట్లకు వచ్చినట్టు తేలింది. ఇక ఇన్ఫోసిస్ షేర్ విలువ 7.84 శాతం పుంజుకుని రూ.1,612.20 వద్ద ఉన్నది. దీంతో సంస్థ మార్కెట్ విలువ రూ.48,652.73 కోట్లు పెరిగి రూ.6,69,135.15 కోట్లకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో ఇరు సంస్థల ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలకు తగ్గట్టుగా ఉండటమే ఇందుకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. క్యూ3లో టీసీఎస్ రూ.11,735 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.6,106 కోట్ల లాభాల్ని అందుకున్నది తెలిసిందే.

#### గ్లోబల్ మార్కెట్లలో..

అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా ప్రధాన మార్కెట్లలో జపాన్ లాభాల్లో ముగిసింది. దక్షిణ కొరియా, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. అయితే ఐరోపా మార్కెట్లలో కీలకమైన జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ సూచీలు లాభాల్లోనే కదలాడుతున్నాయి. అమెరికా మార్కెట్లు కూడా గురువారం లాభాల్లోనే ముగిశాయి. ఇదిలావుంటే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.41 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.36 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా ఐటీ అత్యధికంగా 5.06 శాతం, టెక్నాలజీ 4.40 శాతం, రియల్టీ 1.93 శాతం, చమురు-గ్యాస్ 1.71 శాతం, ఎనర్జీ 1.09 శాతం, టెలికం 0.77 శాతం పెరిగాయి.

#### ఒక్కరోజే రూ.2.76 లక్షల కోట్లు వృద్ధి

మదుపరులు పెట్టుబడుల దిశగా పరుగులు పెట్టడంతో ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.2.76 లక్షల కోట్లు ఎగిసింది. అంతకుముందు మూడు రోజులూ సూచీలు లాభాల్లోనే ముగియడంతో ఈ నాలుగు రోజుల్లో మదుపరుల సంపద రూ.6,88,711.19 కోట్లు ఎగబాకినైట్టెంది. దీంతో ప్రస్తుతం బీఎస్ఈ మార్కెట్ క్యాప్ రూ.3,73,29,676.27 కోట్లకు చేరింది. ఈ వారంలో సోమవారం మినహా మిగతా నాలుగు రోజులు సూచీలు లాభాలనే అందుకున్నాయి. అయితే సోమవారం భారీ నష్టాలనే మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 671, నిఫ్టీ 198 పాయింట్లు క్షీణించాయి. ఈ ఏడాది మొదలు ఇదే అత్యధికం కావడం గమనార్హం.



# చమురు మార్కెట్‌లో ఎర్ర కల్లోలం

### హౌతీలపై అమెరికా, బ్రిటన్ ప్రతీకార దాడులు

### రెడ్ సీలో ఆయిల్ రవాణాకు ఆటంకం

### 3 శాతం ఎగబాకిన ధరలు

న్యూఢిల్లీ,

ఎర్ర సముద్రంలో నెలకొన్న పరిస్థితులు.. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో కల్లోలం రేపుతున్నాయి. యెమన్‌లో హౌతీ తిరుగుబాటుదారులకు చెందిన డజనుకుపైగా స్థావరాలపై అమెరికా, బ్రిటన్ సైన్యం ప్రతీకార దాడులకు దిగింది. అటు ఆకాశం నుంచి, ఇటు సముద్ర జలాలపై నుంచి అగ్రరాజ్యాల దాడులు జరుగుతున్నాయి. దీనికి మరికొన్ని దేశాల మద్దతు కూడా ఉన్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే చమురు ధరలు 3 శాతం మేర పెరిగాయి. గాజా విషయంలో ఇజ్రాయెల్ తీరును నిరసిస్తూ ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై హౌతీ రెబల్స్ దాదాపు రెండు నెలలుగా దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇది ఇజ్రాయెల్‌తోపాటు ఆసియా, ఐరోపా వర్తక, వాణిజ్యాన్నే దెబ్బతీస్తున్నది. ముఖ్యంగా ఆ దారి గుండా జరుగుతున్న చమురు రవాణాపై ప్రభావం పడుతున్నది.ఇప్పటికే ట్యాంకర్లు ఆ మార్గాన్ని కాదని దూరం ఎక్కువైనా వేరే మార్గాన్ని ఎంచుకున్నారు. తాజాగా అమెరికా, బ్రిటన్ల జోక్యంతో ఈ వ్యవహారం మరింత ముదిరింది. దీంతో ఎర్ర సముద్రం మీదుగా అరకొరగా నడిచే నౌకలు కూడా ఆగిపోవాల్సి వస్తున్నది. ఫలితంగా రవాణా, ఇతరత్రా ఖర్చులు పెరిగిపోగా, సహజంగానే అది చమురు ధరల్ని ఎగదోస్తున్నది. అందులో భాగంగానే బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 2.21 డాలర్లు లేదా 2.9 శాతం పెరిగి 79.62 డాలర్లకు చేరింది. అమెరికా, వెస్ట్ టెక్సాస్ అంతర్జాతీయ క్రూడ్ ఫ్యూచర్స్‌లో సైతం 2.13 డాలర్లు లేదా 3 శాతం ఎగిసి 74.15 డాలర్లు పలికింది.

అంతా గమనిస్తున్నాం

తాజా పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నామని సౌదీ అరేబియా అన్నది. చమురు ఎగుమతిదారుల్లో సౌదీ టాప్ అన్న సంగతి విదితమే. భారత్‌కూ పెద్ద ఎత్తున ఇది క్రూడ్‌ను ఎగుమతి చేస్తున్నది. పరిస్థితులు ఎలా ఉన్నా.. ఇప్పటిదాకా సౌదీ ధరల్ని పెంచలేదు. అందుకే భారత్‌కూ పెద్దగా ఇబ్బంది రాలేదు. అయితే గ్లోబల్ మార్కెట్‌లో పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా పెంచాలన్న ఒత్తిడి ఒపెక్ దేశాల నుంచి సౌదీపై వస్తే.. ఆ ప్రభావం భారతీయ మార్కెట్‌పై తప్పక ఉంటుందన్న అభిప్రాయాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. అగ్ర రాజ్యాల జోక్యం ఈ వ్యవహారాన్ని ప్రపంచవ్యాప్తం చేసిందన్న వాదనలూ వ్యక్తమవుతున్నాయి.

భారత్‌పై ప్రభావం

రెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చన్న అంచనాలున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈసారి 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావచ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి.అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనుకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఇక గత నెల ప్రథమార్ధంతో పోల్చితే ఇప్పుడు ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్‌సన్ రిసెర్చ్ గుర్తుచేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది.

# టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీ కాపు సంక్షేమ సంఘం నేత హరిరామజోగయ్య

**ఏలూరు, క్షిత ప్రతినిధి**

టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీని కూడా చేర్చుకోవాలని సూచించానని.. అందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సానుకూలంగా స్పందించారని మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య తెలిపారు. శనివారం నాడు తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... పవన్‌తో ఇటీవల మంగళగిరి జనసేన కార్యాలయంలో రెండు గంటలపాటు చర్చించానని తెలిపారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసి పది వేలకు పైగా ఓట్లు సాధించిన 60 సీట్లను మళ్లీ జనసేనకే కేటాయించాలని కోరారు. కనీసం 40 సీట్లు అయినా కేటాయించాలని నేడు జనసేన శ్రేణులు ఆశిస్తున్నాయని తెలిపారు. నాలుగు కోట్ల మంది ప్రజలకు అన్ని అవసరాలు తీర్చగలిగే ఉమ్మడి మేనిఫెస్టోను రూపొందించాలని సూచించానని అన్నారు. పవన్ పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, భీమవరం , తాడేపల్లిగూడెం స్థానాల్లో ఏదో ఒక చోట నుంచి పోటీ చేయాలని కోరినట్లు తెలిపారు. పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ధృఢంగా ఆశిస్తున్న కార్యకర్తల కోసం కనీసం రెండేళ్లు పవన్‌కు ముఖ్యమంత్రి స్థానం కల్పించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయని హరిరామ జోగయ్య పేర్కొన్నారు.

# ప్రజలకు ప్రముఖుల సంక్రాంతి శుభాకాంక్షలు

## గవర్నర్, సిఎంల శుభాకాక్షలు

**హైదరాబాద్, క్షిత ప్రతినిధి**

సంక్రాంతి సందర్భంగా ప్రజలకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.గవర్నర్ తమిళి సై తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ సంక్రాంతి అందరికీ స్పెషల్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది అయోధ్య రామ మందిరం ప్రారంభం కాబట్టి అందరికీ ప్రత్యేకమేనన్నారు. రామ్ మందిర్ పాటను తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం ఢిల్లీ వెళు న్నామని అన్నారు. ఢిల్లీ పర్యటన రాజకీయ పర్యటన కాదని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పై కైట్ ఫెస్టివల్‌నీ శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. పతంగులకి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని చెప్పారు. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందని హరీష్‌రావు పేర్కొన్నారు.

# అందుబాటులో లేని కాళేశ్వరం

## అందుకుకే ఎస్సారెస్పీకి నీళ్లివ్వలేం

## అధికారులతో సమీక్షలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ క్షిత ప్రతినిధి**

కాళేశ్వరం అందుబాటులో లేకపోవడంతో ఎస్సారెస్పీ స్టేజ్ 2 నీళ్లు ఇవ్వలేకపోతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులు, నీటి విడుదల అంశాలపై జలసౌధలో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఏడాది చివర నాటికి కొత్తగా 4.5 నుంచి ఐదు లక్షల ఎకరాలకు నీరందించే విదంగా ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తున్నట్టు అధికారులు వివరించారు.ఇపుడు అవసరమైన నిధులు వ్యయం చేసి కొత్త ఆయకట్టు సృష్టించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. కొత్తగా ప్రాజెక్టులలో నీరందించే విషయంలో అడ్డంకులన్నీ అధిగమించి సకాలంలో నీరందించాలని సూచించారు. రాబోయే జూన్ నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులు, ఏడాది చివర నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులపై పనులు వేగవంతం చేయాలని సూచించారు. కృష్ణా, గోదావరి బేసిన్ లలో సుమారు 18 ప్రాజెక్టులలో పలు ప్యాకేజీల కింద ఈ ఏడాది చివర నాటికి నీరందిస్తామన్నారు. రాబోయే ఐదేండ్లలో ఏ ప్రాజెక్టులలో కొత్త ఆయకట్టు ఎంత ఇస్తున్నామో సమాచారం సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చే విషయంలో ఉన్న ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఆయకట్టుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు మంథని నియోజకవర్గానికి నీరందించే పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో చెరువుల పూడిక కార్యక్రమాలు, జంగిల్ కటింగ్ చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వర్షాకాలంలోపు అన్ని చెరువుల పనులు పూర్తి చేయాలన్నారు. ఐడీసీ పరిధిలోని అన్ని చిన్న ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కోయినా ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీల నీరు మనకు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. మహారాష్ట్రకు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్ ఉత్పత్తికి సంబందించిన వ్యయం అందిస్తామని సూచించామని తెలిపారు.

# రెడ్లరేపాక లో జరిగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్శించిన సెంట్రల్ అబ్జర్వర్

## - కమల వర్ధన్ రావు ఐఏఎస్

## - కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకునేలా చూడాలి

## - ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి









**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జిల్లాలోని వలిగొండ మండలం, రెడ్లరేపాక గ్రామంలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సెంట్రల్ అబ్జర్వర్ కమల వర్ధన్ రావు ఐఏఎస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈఓ, తోపాటు ఐటి అసిస్టెంట్ మేనేజర్ బ్రిజెంద్ర మిశ్రా, తెలంగాణ రాష్ట్ర టీబీ ఆఫీసర్ డాక్టర్ ఏ.రాజేశం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.పరిపూర్ణ చారి, పివోఎన్సిడి డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, అధికారులు కలిసి సందర్శించారు. అనంతరం సెంట్రల్ అబ్జర్వర్ కమలవర్ధన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, సేంద్రియ ఎరువులతో పండిన పంటలు ఆరోగ్య దాయకమని, స్వీట్లు, ఉప్పు ఎక్కువగా తినకూడదని, వ్యాయామం, నడక ప్రతిరోజు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎవరైనా మాట్లాడాలని కోరగా టీబి వ్యాధి వచ్చిన తగ్గిపోయినటువంటి జి.యాదమ్మ మాట్లాడుతూ టీబీ వచ్చినప్పుడు చాలా బాధపడ్డాను అని మందులు మరవకుండా ప్రతిరోజు వాడి వ్యాధి నుంచి కోలుకున్నానని, ఈ వ్యాధికి మందులు మరియు ప్రతినెల రూ.500/- రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇచ్చేవారని, మొత్తం మూడు వేల రూపాయలు అందినట్ల పౌష్టికాహారం కోసం ఇచ్చారని తెలిపారు. ఈ విధంగా సహాయ సహకార అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎన్సీడీ షుగర్ వ్యాధి, బిపి ఉన్న జె.నరసింహ, జె.మల్లయ్య మాట్లాడుతూ వారికి ప్రతినెల షుగర్ మరియు బిపి పరీక్షలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు ఇస్తున్నారని తెలిపారు. అదేవిధంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.పరిపూర్ణ చారి మాట్లాడుతూ జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్సీడీ ద్వారా షుగర్ మరియు బీబీ పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నామని, టీవీ నివారణలో భాగంగా తెమడ పరీక్షలు నిర్వహించి టీవీ ఉన్నవారికి ప్రతినెల మందులు మరియు పౌష్టికాహారం కోసం ప్రతినెల రూ.500/- రూపాయలు ఉచితంగా ఇస్తున్నామని, అలాగే ఎన్సిడి పరీక్షలలో క్యాన్సర్ను కూడా గుర్తించి తగు వైద్య సహాయం చేస్తున్నామని మరియు ఆయుష్మాన్ భారత్ కింద నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఉచిత




ఆరోగ్య బీమా పథకం అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి ఆరోగ్య పథకాలు చేరేటట్లు చూస్తున్నామని, అలాగే ఆశా కార్యకర్త వరలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య పథకాలలో ప్రజలకి చేరవేయడం లో తమ వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత, హెచ్ఈవో జి. ఇస్తారి, వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ సువర్ణ కుమారి, శేరి, ఎంపిహెచ్ఏ లక్ష్మి, ఎల్టి ప్రీతమ్, ఆశా కార్యకర్తలు, సర్పంచ్ అరుంధతి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్, ఉప సర్పంచ్ కందుల నరేష్, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉజ్వల పథకం వారు, తదితరులు పాల్గొన్నారు.

# సింధు యక్షగానం జలంధర నాటక ప్రదర్శన

## - దేవదాయ శాఖ మరియు సంస్కృతిక శాఖ ఆదేశాల మేరకు

## - ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అవరణంలో నాటకం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం దేవదాయ శాఖ మరియు సంస్కృతిక శాఖ వారి ఆదేశాల మేరకు గురువారం నాడు ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆవరణంలో సింధు యక్షగానం జలంధర నాటకం ప్రదర్శించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ జినుకుంట్ల చంద్రయ్య, ఆలయ ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ గడ్డం నరసయ్య, బృందం గడ్డం శంకరయ్య, గడ్డం యాదయ్య, గడ్డం కాశయ్య, గడ్డం గోరయ్య, గడ్డం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# అడవి బిడ్డల అక్షరయాత్రకు నాందీగీతం

అక్షర జ్ఞానానికి ఆమడదూరంలోనే ఉండిపోయిన ఆదివాసులు అందలం ఎక్కేందుకు తొవ్వ దొరికింది. విజ్ఞానసముపార్జన దిశగా మరింత వేగంగా అడుగులు వేసేందుకు మార్గం సుగమమైంది. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కేంద్రీయ గిరిజన వర్సిటీ ఏర్పాటుకు భారత ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారక్క పేరిట ములుగు జిల్లాలో ఈ జాతీయస్థాయి విశ్వవిద్యాలయాన్ని కేంద్రం నెలకొల్పనున్నది.గిరిజన వర్సిటీకి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లోని ఉభయసభల్లో పాస్ అవగా, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన బిల్లును తొలుత లోక్‌సభలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రవేశపెట్టారు. ఈ యూనివర్సిటీ పేరును కేంద్ర విశ్వవిద్యాలయాల జాబితాలో చేర్చుతూ ఇప్పటిదాకా ఉన్న చట్టానికి సవరణ చేయాలని ప్రతిపాదించారు. 2009 సెంట్రల్ యూనివర్సిటీల చట్టాన్ని సవరించి సమ్మక్క-సారక్క విశ్వవిద్యాలయాన్ని అందులో చేర్చనున్నట్టు బిల్లులో పేర్కొన్నారు.ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ వేరుపడ్డ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం పేరు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014. ఆ చట్టంలో పొందుపర్చిన హామీల్లో ఉభయ రాష్ట్రాల్లో గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు అంశం ఒకటి. ఆ చట్టాన్ని అనుసరించి



కేంద్ర సర్కారు.. ఏపీలో 2019లోనే గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పింది. ఇటు తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు అంశాన్ని మాత్రం నిర్లక్ష్యం చేసింది.

రాష్ట్రంలో ఇప్పటికే కొనసాగుతున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) స్థాయిలో సమ్మక్క-సారక్క యూనివర్సిటీని నెలకొల్పేలా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినప్పటికీ కేంద్రం ఇన్నేండ్లు తాత్సారం చేస్తూ వచ్చింది. భావితరాలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ సర్కారు ప్రణాళికలు రూపొందించగా.. గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పేందుకు అవసరమైన ఏర్పాట్లు, డీపీఆర్ రూపొందించే బాధ్యతను కేంద్రం హెచ్‌సీయూకు అప్పగించింది.విద్యార్థులు, ఉపన్యాసకుల నిష్పత్తి, భవనాల నిర్మాణం, మౌలిక వసతులు తదితర అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న హెచ్‌సీయూ మొత్తం రూ.1200 కోట్ల అంచనాలతో నివేదికను కేంద్రానికి సమర్పించింది. ములుగు జిల్లా జాకారంలోని యువజన శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ తాత్కాలిక తరగతులు ప్రారంభించేందుకు అనుకూలంగా ఉన్నదని తెలిపింది. అలా 2019లోనే తరగతులు ప్రారంభమవుతాయని గిరిజన సంక్షేమ యంత్రాంగం భావించినప్పటికీ వివిధ కారణాల దృష్ట్యా వాయిదా పడుతూ వచ్చింది. సాంకేతిక కారణాల నేపథ్యంలో కేటాయించిన నిధుల బదిలీ, సదరు భూములకు పరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం జరిగింది.సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. ముఖ్యంగా స్థానిక ప్రభుత్వంగానే కాక, పార్టీపరంగా బీఆర్ఎస్ చేసిన అలుపెరుగని పోరాటం మరువలేనిది. ములుగు జిల్లా జాకారం గట్టమ్మ ఆలయ సమీపంలో 335.04 ఎకరాల భూములను వర్సిటీ కోసం కేటాయించిన ఫైళ్లను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రానికి పంపడమేకాక అనేకసార్లు విజ్ఞప్తి చేశారు కూడా. ప్రధాని మోదీకి స్వయంగా వినతిపత్రం ఇచ్చారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి రెడ్డి సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని అధికారుల బృందం ములుగు గట్టమ్మ ప్రాంతంలో భూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది.కేంద్ర బృందంతో మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి సమావేశమై చర్చించారు. పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండాకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ తరఫున విన్నపాలు అందాయి. గిరిజన పరిశోధన సంస్థ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వంటి వివిధ పరిశోధన సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లోనూ రాష్ట్ర మంత్రులు వర్సిటీ ఆకాంక్ష గురించి వినిపించారు. గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, వామపక్ష పార్టీల నేతల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించిన సందర్భాలూ ఉన్నాయి. విద్యార్థులు పీఎం మోదీ పేరుతో పోస్ట్ కార్డులు పంపారు.హెచ్‌సీయూ స్థాయిలో రెండు దశల్లో నెలకొల్పనున్న ఈ వర్సిటీ కోసం కేంద్ర ప్రభుత్వం రానున్న ఏడేండ్ల కాలంలో మొత్తం రూ.889.07 కోట్లను వెచ్చించనున్నది. దశాబ్ది కాలంగా ఎదురుచూస్తున్న గిరిజన విశ్వవిద్యాలయం ఎట్టకేలకు సాకారమవుతున్న దరిమిలా తమ జాతిలో విద్యా విప్లవం రానున్నదన్న ఆనందోత్సాహాలు అడవి బిడ్డల్లో కనిపిస్తున్నాయి. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టుగానే స్థానిక కోటా కింద కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేయడం.. గిరిజన బిడ్డలకు కలిసొచ్చే అంశమే. ఆదివాసీ గిరిజన కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, కట్టుబొట్టు, ఆచార వ్యవహారాలు, జీవనశైలి, ఆదివాసుల చరిత్రపై లోతైన పరిశోధనలకు ఈ యూనివర్సిటీ వేదిక కానున్నది. అయితే, ఆధునిక కోర్సులతోపాటు గిరిజన ఆచారాల కేంద్రీకృత విద్య, పరిశోధనలను ప్రోత్సహించేలా పలు ప్రత్యేక కోర్సులు నిర్వహించనున్న ఈ వర్సిటీలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానాన్ని అనుసరిస్తామని చెప్తున్న కేంద్రం ఆదివాసీలు, గిరిజన యువతకు ప్రత్యేక కోటాలో ప్రవేశాలు కల్పించే విషయంలో సుముఖంగా లేకపోవడం ఆ తెగల్లో నైరాశ్యం నింపే ముచ్చటే.

# 1949లో..అయోధ్యలో!

ఆధ్యాత్మిక నగరం 'అయోధ్య' వేడుకలకు ముస్తాబవుతున్నది. నూతనంగా నిర్మితమైన రామ మందిరంలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాల రాముడిని సాదరంగా ఆహ్వానించేందుకు భారతీయులు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్న ఈ సమయంలో బాల రాముడి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి రోజుల్లో అయోధ్య రామ మందిరం ఉనికిని కాపాడుకునేందుకు ఆనాడు రామభక్తులు జరిపిన పోరాటం.. దాన్ని అడ్డుకునేందుకు నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను 'స్వరాజ్య' మీడియా సీనియర్ ఎడిటర్ స్వాతి గోయల్ శర్మ సోషల్‌మీడియాలో పంచుకున్నారు.బ్రిటీష్ కాలంలో మొదలై మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా కొనసాగిన అయోధ్య రామ మందిరం వివాదం 2019లో సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పుతో సమసిపోయింది. వందల ఏండ్ల పాటు కొనసాగిన వివాదాస్పద రామ జన్మభూమి హిందువులకే చెందుతుందని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం విదితమే. అయితే ఈ తీర్పు హిందువులకు అనుకూలంగా రావడానికి మాత్రం 1949లో జరిగిన ఓ ఘటనే ప్రధాన కారణం. ఆనాడు రామభక్తులు చూపిన తెగువ వల్లనే నేడు అయోధ్యలో బాలరాముడు కొలువుదీరుతున్నాడు. అప్పటి జిల్లా మేజిస్ట్రేట్, అయోధ్య నగర మేజిస్ట్రేట్ రామభక్తులు చూపిన ధైర్యసాహసాలు వమ్ముకాకుండా చూశారు. ఆ సమయంలో కేంద్రంలో ఉన్న పాలకులు రామభక్తుల తెగువను నీరుగార్చే ప్రయత్నం చేసినప్పటికీ జిల్లా మేజిస్ట్రేట్, అయోధ్య నగర మేజిస్ట్రేట్ అడ్డుకున్నారు.




అయోధ్యలోని వివాదాస్పద రామజన్మభూమి స్థలాన్ని తిరిగి పొందేందుకు వందల ఏండ్లుగా సాధువులు, పూజారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. 1528లో బాబ్రీ మసీదు నిర్మితమైన స్థలం ఒకప్పుడు హిందువులకు పుణ్యక్షేత్రంగా విలసిల్లేది. బ్రిటిష్ కాలంలోనూ అయోధ్య రామ జన్మభూమి కోసం పోరాటం జరిగింది. ఈ క్రమంలోనే 1934లో మతపరమైన అల్లర్లు చోటుచేసుకున్నాయి. రామ జన్మభూమిని తిరిగి పొందే ప్రయత్నాల్లో భాగంగా అప్పటి సాధువులు ఓ ప్రణాళిక రచించారు. బాబ్రీ మసీదు సెంట్రల్ డోమ్ కింద బాలరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రాణ ప్రతిష్ఠ చేయాలని అనుకున్నారు.

అనంతరం బాలరాముడి విగ్రహాన్ని 'అచల్' (కదలనిది)గా ప్రకటించాలని వ్యూహం రచించారు.బాబ్రీ మసీదు వెలుపల చబుత్రా (ప్లాట్‌ఫామ్)పై ఉన్న చిన్న రామ మందిరానికి మహంత్ అభిరామ్ పూజారిగా ఉండేవారు. అయోధ్యలోని చరిత్రాత్మక హనుమాన్ గడీ ఆలయానికి కూడా ఆయనే ప్రధాన పూజారి. ఆ చబుత్రా వద్దనే రామభక్తులు, సాధువులు పూజలు చేసేవారు. తీర్థప్రసాదాలు సమర్పించేవారు. ఎన్నటికైనా అక్కడ రామమందిరం నిర్మించి తీరాలని మహంత్ అభిరామ్ కలలు కనేవారు. హనుమాన్ గడీ ఆలయానికి సమీపంలో రామ్‌దాస్ అనే సాధువు తదితరులతో కలిసి రామ్‌లల్లాను బాబ్రీ మసీదులో ప్రతిష్ఠించాలని ప్రణాళిక వేశారు. అందుకుగానూ 1949 డిసెంబర్ 22 శుక్ల తృతీయ నాడు పవిత్రమైన తిథిని ఎంచుకున్నారు.ప్రణాళికలో భాగంగా బాబ్రీ మసీదు వెలుపల, రామ జన్మభూమి వద్ద అఖండ కీర్తనలు, రామచరిత మానస్, భజనలు చేయసాగారు. దీంతో స్థానిక ముస్లింలు ఆందోళనకు గురై ఫైజాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ కేకే నాయర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. పరిస్థితిని చక్కదిద్దాలని అయోధ్య నగర మేజిస్ట్రేట్ ఠాకూర్ గురుదత్‌ను ఆయన ఆదేశించారు. వివాదాస్పద స్థలం వద్ద జరుగుతున్న కార్యక్రమాలను వెంటనే ఆపాలని గురుదత్ సాధువులకు చెప్పారు.

అయినప్పటికీ వారు కార్యక్రమాలను కొనసాగించారు. అయితే అనుకున్న ప్రణాళికను ఆచరణలో పెట్టేందుకు సుమారు 1008 మందికిపైగా భక్తులు నిత్యం అక్కడ ఉండాలని, ప్రజలను కూడా కీర్తనల్లో పాల్గొనేలా చేయాలని సాధువులు భావించారు.1934లో జరిగిన అల్లర్ల తర్వాత బాబ్రీ ప్రాంగణంలోకి హిందువులు రాకుండా ఆంక్షలు విధించారు. వివాదాస్పద స్థలంలోకి ఎవరూ ప్రవేశించకుండా ఓ గేటును ఏర్పాటు చేసి, అక్కడ రాత్రి పూట ముస్లిం వ్యక్తిని కాపలాగా ఉంచారు. అనుకున్న ప్రణాళికను అమలు చేయాలంటే అతన్ని దాటుకొని వెళ్లాలి. అయితే అది అంత సులువేమీ కాదు. కానీ, తమ ఆరాధ్య దైవం కోసం సాధువులు ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నారు.ఆ రోజు రానే వచ్చింది. అది 1949 డిసెంబర్ 22 అర్ధరాత్రి. రామ్‌దాస్ అనే సాధువు ప్రణాళికను అమలు చేసేందుకు సిద్ధమయ్యాడు. బాలరాముడి విగ్రహం, గంట, పూజా సామగ్రితో అతను బాబ్రీ మసీదు ప్రాంగణానికి చేరుకున్నాడు. సంచిలో ఉన్న గంటతో సెక్యూరిటీ గార్డును గాయపరిచి బాబ్రీ మసీదులోకి ప్రవేశించాడు. సెంటర్ డోమ్ కింద బాలరాముడిని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించాడు. బాలరాముడి విగ్రహాన్ని తొలగించేందుకు వీలు లేకుండా, ఇనుప మేకులతో భద్రపరిచాడు.తర్వాతి రోజు ఉదయం అయోధ్య అంతటా ఓ వార్త దావానలంలా పాకింది. 'ముందు రోజు రాత్రి మసీదు సమీపంలో సెక్యూరిటీ గార్డు ఓ వెలుగును చూశాడు. అనంతరం కొంత సమయం పాటు అతడు తన దృష్టిని కోల్పోయాడు. అనంతరం వెలుగు తగ్గుముఖం పట్టింది. సెంట్రల్ డోమ్ కింద ఓ బాలుడు నాట్యం చేయటం అతడు చూశాడు. అది చూసిన వెంటనే అతడు స్పృహ కోల్పోయాడు. ఉదయాన్నే లేచి చూస్తే డోమ్ కింద బాలరాముడి విగ్రహం ఉంది' అనే వార్త అయోధ్య అంతటా వ్యాపించిందిఈ విషయం తెలుసుకున్న స్థానిక ముస్లింలు.. అప్పటి కేంద్ర ప్రభుత్వ పాలకులకు తెలియజేశారు. బాలరాముడి విగ్రహాన్ని తొలగించి, బాబ్రీ మసీదు ప్రాంగణానికి తాళం వేయాలని నాటి ప్రధాని నెహ్రూ.. యునైటెడ్ ప్రావిన్స్ (ఉత్తరప్రదేశ్) పాలకుడు గోవింద్ బల్లభ్ పంత్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఓ నోట్‌ను పంపారాయన. ఈ నోట్ 2005లో అనుమానాస్పదంగా మాయమైంది.కేంద్రం నుంచి ఆదేశాలు అందుకున్న గోవింద్ అయోధ్యకు బయలుదేరారు. కానీ, అయోధ్య నగర మేజిస్ట్రేట్ ఠాకూర్ గురుదత్ గోవింద్ పంత్‌ను ఫైజాబాద్‌లోనే అడ్డుకున్నారు. అయోధ్యలో అడుగు పెడితే.. మీ ప్రాణాలకే ప్రమాదమని, అల్లర్లు చెలరేగే ఆస్కారం ఉందని చెప్పి వెనక్కి పంపించేశారు. అనంతరం కొంతకాలానికి ముస్లింలు వివాదాస్పద స్థలంలో ప్రవేశించకుండా గురుదత్ ఆంక్షలు విధించారు. బాలరాముడి విగ్రహం తొలగించకుండా అడ్డుకునే క్రతువులో ఫైజాబాద్ మేజిస్ట్రేట్ కేకే నాయర్ కూడా కీలక పాత్ర పోషించారు.విగ్రహాన్ని తొలగిస్తే నగరంలో అల్లర్లు చెలరేగుతాయని ఆయన కేంద్రానికి పరిస్థితిని వివరించారు. నాడు కేకే నాయర్ కృషి ఫలితంగానే బాలరాముడు అక్కడే కొలువయ్యాడు. కొంతకాలానికి 1950 జనవరిలో వాటిని తొలగించకుండా ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీ చేసింది. ఐదేండ్ల తర్వాత దీన్ని హైకోర్టు సమర్థించింది. అనంతరం బాలరాముడికి పూజలు జరిపేందుకు అనుమతులు లభించాయి. ఈ ఘటనే నేటి రామమందిరానికి అంకురార్పణగా చరిత్రలో నిలిచిపోయింది. బాలరాముడిని ప్రతిష్ఠించిన నాటి నుంచి ఏటా అయోధ్యలో 'భగవంత్ ప్రకట్య మహోత్సవ్' పేరిట అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు వేషధారణలో చిన్నారులు కనువిందు చేస్తుండగా.. భారీ శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ ఏడాది జనవరి 14న వచ్చే శుక్ల తృతీయ రోజు ఈ మహోత్సవం జరుగనున్నది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# నా సామిరంగ నుంచి 'సీసా మూత ఇప్పు' లిరికల్ సాంగ్ రిలీజ్

అక్కినేని నాగార్జున చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ' . ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా.. విజయ్ బన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ట్రైలర్‌తో పాటు పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి పార్టీ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.




# రాఖీ సావంత్‌కు ముందస్తు బెయిల్ నిరాకరణ

రాఖీ సావంత్ చిక్కుల్లో పడింది. ఆమె దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ముంబైలోని దిందోషి కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టిపారేసింది. జనవరి 8వ తేదీన జరిగిన విచారణలో అదనపు సెషన్స్ జడ్జి శ్రీకాంత్ వై భోంసలే ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారమే ఆ ఆర్డర్‌కు చెందిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. తన ప్రైవేటు వీడియోలను రాఖీ సావంత్ లీక్ చేసినట్లు ఆమె మాజీ భర్త అనిల్ దురానీ కోర్టులో కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐటీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం సావంత్‌పై అంబోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు రాఖీ సావంత్ తనకు చెందిన ప్రైవేటు వీడియోలను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో రిలీజ్ చేసిందని దురానీ ఆరోపించారు. తనను ఓ బోగస్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాఖీ సావంత్ తరపు న్యాయవాది అలీ ఖాసిఫ్ ఖాన్ దేశ్‌ముక్ ఆరోపించారు. రాఖీ సావంత్ రిలీజ్ చేసిన వీడియోలు అసభ్యకరంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేసు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు బెయిల్ జారీ చేయడం లేదని సెషన్స్ జడ్జి తెలిపారు.



# నాకు హిందీ రాదు అంటున్న కీర్తి సురేష్..

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేను శైలజతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి అనతికాలంలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళ సినిమాలు చేస్తూ ఉంది. ఇప్పటికే జయం రవితో సైరెన్ మూవీ చేస్తున్న తాజాగా 'రఘు తాతా' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాకు సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి రీసెంట్‌గా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు.



# నాకు హీరో చేతిలో చావు దెబ్బలే!

షారుక్ ఖాన్ వరుస విజయాలతో జోరుమీదున్నారు. నిరుడు మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. 2023లో గూగుల్‌లో సెర్చ్ చేసిన టాప్ 10 సినిమాల జాబితాలో షారుక్ నటించిన 'జవాన్', 'పఠాన్' ఉండటం విశేషం. తాజాగా ఆయన ఓ అవార్డు ఫంక్షన్‌లో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'నేను చాలా వరకు ఆశాజనకమైన, సంతోషకరమైన కథలే ఎంపిక చేసుకుంటాను. నా సినిమాల్లో హీరో పాత్ర మంచి పనులు చేస్తూ ఆదర్శంగా ఉంటుంది. నేను నెగెటివ్ పాత్ర పోషిస్తే హీరో చేతిలో చావుదెబ్బలు తప్పవు. చెడుపై ఎప్పటికైనా మంచే గెలుస్తుంది కదా' అని చెప్పారు. 30 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న షారుక్ తొలినాళ్లలో కొన్ని నెగెటివ్ రోల్స్ చేశారు. తర్వాత రొమాంటిక్ సినిమాలను ఎంచుకొని స్టార్ హీరో అయ్యారు.



# కలల వెంట పరుగు

కెరీర్ ఆరంభంలో దక్షిణాదిలో ఓ వెలుగువెలిగిందీ పంజాబీ భామ రకుల్‌ప్రీత్‌సింగ్. ముఖ్యంగా తెలుగులో అగ్ర హీరోలతో నటించి టాప్‌లీగ్‌లోకి దూసుకుపోయింది. ఆ తర్వాత ఏమైయిందో కానీ ఒక్కసారిగా రేసులో వెనకబడింది. ఆ తర్వాత బాలీవుడ్ వైపు అడుగులు వేసి అక్కడ కొన్ని కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాల ద్వారా సత్తా చాటే ప్రయత్నం చేసింది. అయితే నటిగా ఈ అమ్మడి పర్ఫార్మెన్స్‌కు పేరొచ్చింది కానీ సినిమాలు ఆశించిన విజయాలను సాధించలేకపోయాయి. ప్రస్తుతం ఈ సొగసరి కెరీర్ ఆశాజనకంగానే ఉంది. తమిళ, హిందీ ఇండస్ట్రీలలో భారీ సినిమాల్లో నటిస్తున్నది. ఇటీవలే ఈ భామ బాలీవుడ్‌లో పదేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది.



## సొగసులు ఒలకబోస్తున్న ఇనయా సుల్తానా..

# అభ్యాసలో పేరెంట్స్ ముగ్గుల పోటీలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అభ్యాస స్కూల్ లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలుమహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి స్థానిక గణేష్ నగర్ లోని అభ్యాస స్కూల్ లో విద్యార్థుల పేరెంట్స్ ముగ్గుల పోటీలు నిర్వహించారు 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ మాట్లాడుతూ ముగ్గులల్ల ప్రతిభ చూపినట్లే చదువులో కూడా చూపించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణ చందర్ మాట్లుడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం వల్ల పిల్లలకు తల్లిదండ్రుల కు పండుగల మీద మంచి అవగాహన అవసరం అందులో బాగంగా అభ్యాస స్కూల్ లో ఏర్పాటు చేయడం అభినంద నీయం అని అన్నారు 41వ డివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మస్వామి గౌడ్ మాట్లాడుతూ అభ్యాస స్కూల్ లో ఏ ప్రోగ్రామ్ చేసిన విద్యార్థుల భవిష్యత్ లో ఇలాంటి పోటీలు ఎక్కడ ఏర్పాటుచేసిన ఆ పోటీలలో విజేతలుగా నిలుస్తారని పాఠశాల యాజమాన్యాన్ని కి అభినందనీయం అని చెప్పారుఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బోగీ సువర్ణ సురేష్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మజనార్దన్ స్కూల్ డైరెక్టర్మీర్జా నసీర్ ఉల్లా బేగ్ కరస్పాండెంట్ మీర్జా అఖిల్ బేగ్ ప్రిన్సిపాల్ మండల శిరీష కాలనీ ప్రెసిడెంట్విజయ్ యాకూబ్ ఖాన్ సారంగపాణి కరుణాకర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి రాధిక అశ్విని జీవనజ్యోతి జాకీయ సుల్తానా వరుసగా బహుమతులు గెలుచుకున్నారు కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు యువతి యువకులలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**అక్షిత, చిట్యాల**

క్రీడలు యువతీ యువకులలో ఐక్యతను, స్నేహాన్ని పెంచుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం డివైయప్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను యంపిటిసి మెంబర్ దేశబోయిన స్వరూప, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మలతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలలోని సృజనాత్మకత ను వెలికితీస్తాయని అన్నారు. ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, చెస్,క్యారం వంటి క్రీడా పోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జెండాను యంపిటిసి దేషబోయిన స్వరూప, డివైయప్ఐ జెండాను ఆ సంఘ%శీ% నాయకులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెలికంటి నర్సింహా, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్, నర్సింహా ,గోలి సాయికిరణ్, మామిడి రాములు, రాంరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప మానవతావాది లయన్స్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విశ్వవ్యాప్తంగా అందత్వ నివారణలో కృషి చేస్తూ ప్రజాదరణ పొందిన లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ గొప్ప మానవతావాది అని పూర్వ జిల్లా గవర్నర్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. మెల్విన్ జోన్స్ 144 జయంతి సందర్భంగా శనివారం రోజున జనగామలో జరిగిన వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లయన్ బుస్సా సిద్దేశ్వర్ ఆతిథ్యం లో శనివారం రోజు ఉదయం అన్న ప్రసాద వితరణ చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ కన్న పరశు రాములు గౌడ్, మాట్లాడుతూ లయన్స్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో స్థాపించిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి బీభత్సాలు సంభవించినా తక్షణ సహాయం పది వేల డాలర్లు అందించడం తో పాటు అనేక పర్మినెంట్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదని తెలిపారు. లయన్స్ క్లబ్ జనగామ, ఆబాద్ జనగామ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామ క్లబ్ అధ్యక్షుడు డా. బిక్షపతి అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్ నాయకులు వడిషర్ల ప్రవీణ్, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, గంగిషెట్టి ప్రమోద్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు- ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైకాని నరేష్ నిరోధ దంపతుల కుమారుడు శ్రితిక్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు బోగారం గ్రామంలోని సాయిరాం పంక్షన్ లో జరిగిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ హాజరై ఆశీర్వదించారు. ఈ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగపురం ప్రవీణ్, నాయకులు ఎస్కే మోహిన్, రాపోలు, శ్రీకాంత్, బైకాని మహేష్, మల్లేష్, గజరాజు సాయి, జెల్లా శ్రీను, నేర్లకంటి సాయి, అంతటి సంపత్, జింకల ప్రవీణ్, గోగు శ్రీను, సత్తయ్య, రాంబాబు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గానికి ముప్పు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



లేబర్ కోడ్లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు గారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు.సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు.అనేక సంవత్సరాలు పోరాటం చేసి బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించడం సిగ్గుచేటన్నారు.ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ ఎనిమిది గంటల పనిదినాన్ని అవహేళన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినాన్ని అమలు చేస్తుందన్నారు.సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్, రైల్వే, ఎల్ఐసీ, రక్షణ తదితర రంగాలను ప్రైవేట్ పరం చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.దేశ ప్రజల సహజ సంపదను సంపన్నవర్గాలకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.నూతన పరిశ్రమను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిరుద్యోగుల సంఖ్య మరింత పెంచిందన్నారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం వలన రవాణా ఛార్జీలు పెరగడంతో పాటు నిత్యావసర ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు.ప్రజలపై భారం మోపి ప్రజలను దోపిడీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అని ప్రశ్నించారు.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమే దేశభక్తా అని ఎద్దేవా చేశారు.కార్మిక చట్టాల పరిరక్షణకై, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని ఆటో కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని మెడికల్ కాంట్రాక్టులో పని చేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్ పేషంట్ కేర్ శానిటేషన్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తూ జీవో 61 ప్రకారము వారికి వేతనాలు చెల్లించాలని తాడ్డు పార్టీ కాంట్రాక్టు లేకుండా అవుట్సోర్సింగ్ కార్మికులుగా వారిని గుర్తించాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 2024 సంవత్సరము డైరీ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మేకల రవి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాషు మియా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు గారు ఆఫీస్ బేరర్లు గుంపెల్లి మునీశ్వర్ దండు లక్ష్మణ్ గుండె బద్రి సంగి ఏలేందర్ ఎండి యాకోబ్ జిల్లా సమితి సభ్యులు జన్ను శంకర్ విక్టోరియా చందు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ (రిజిస్ట్రేషన్ నెంబర్ 272/2023) అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జంగిలి సాయిబాబాను డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాలలో తన నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా జర్నలిస్టులు ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రాన్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ, గౌరవ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,కోశాధికారి అల్వాల రాజు, ప్రధాన కార్యదర్శి గొర్రె దేవదాస్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

**అక్షిత, చిట్యాల:**



చిట్యాల మండలం వెలిమేడు గ్రామానికి చెందిన అరూరి నర్సింహా మరియు అంశల లక్ష్మమ్మ లు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్ లు శనివార%శీ% వారి దశదిన కర్మల్లో పాల్గొని మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు సర్కంటి సత్తిరెడ్డి, చిర్రగొని శ్రీశైలం,అంతటి రాజు మంకాల.లింగయ్య,చీమల వీరేశం,నాతి బిక్షమయ్య,అంశల సత్యనారాయణ, మేడబోయిన సత్తయ్య దేశబోయిన మల్లేష్, బొంతల నరేందర్ రెడ్డి, చిర్రగొని శ్రీశైలం లు పాల్గొన్నారు..

## క్రీడలు యువతి యువకులలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి:

**అక్షిత, చిట్యాల**

క్రీడలు యువతీ యువకులలో ఐక్యతను, స్నేహాన్ని పెంచుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం డివైయప్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను యంపిటిసి మెంబర్ దేశబోయిన స్వరూప, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మలతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలలోని సృజనాత్మకత ను వెలికితీస్తాయని అన్నారు. ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, చెస్,క్యారం వంటి క్రీడా పోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జెండాను యంపిటిసి దేషబోయిన స్వరూప, డివైయప్ఐ జెండాను ఆ సంఘ%శీ% నాయకులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెలికంటి నర్సింహా, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్, దేశ బోయిన నర్సింహా ,గోలి సాయికిరణ్, మామిడి రాములు, రాంరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్టియు తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అక్షిత, చిట్యాల**

పిఆర్టియు తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు నాయకులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు రెబల్లె శరత్, బండ విజయకుమార్ పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సంపేట రవి గౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం.



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడపట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో శనివారం మత్స్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికలో మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం సాధించింది. శనివారం కోమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. సొసైటీ చైర్మన్ గా దేవపంగు వెంకటి, వైస్ చైర్మన్ గా దేవపంగు ముత్తయ్య, కార్యదర్శి వేమూల వీరబాబు గౌడ్ లు విజయం సాధించారు. వారి వెంట మాజీ అధ్యక్షులు పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, డైరెక్టర్లు కామల్ల వెంకమ్మ, సొందుబి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్.

**సిద్దిపేట జనవరి 13 అక్షిత న్యూస్.**

సిద్దిపేట పట్టణ మాజీ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన రాజు నరేందర్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజలో హరికృష్ణ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో మరియు నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేయాలని నియోజవర్గానికి నాయక సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందని భరోసా ఇచ్చారు ముందు ముందు కూడా నియోజవర్గంలో అభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి సేవాద జిల్లా అధ్యక్షుడు కిష్టారెడ్డి రాష్ట్ర సేవ దట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలబడదాం



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 14 జనవరి 2024 పేజీలు : 8

## డాక్టర్. పల్లె కిషోర్ కుమార్ సంఘమిత్ర పురస్కారం



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయములో ఏస్ ఐ గా విధులు నిర్వహిస్తునడు ఇతను సోషల్ సర్వీస్ మరియు సంగీత కళాకారుడుగా వివిధ నాటక రంగాలలో నాటకాలు వేయడమే కాకుండా చర్మ వ్యాజ్యకారుడుగా గుర్తిం పు పొందిన వ్యక్తి డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ వివేకానంద స్వామి జయంతి పురస్కరించుకొని 161 జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సంఘమిత్ర జాతీయ ప్రతిభ పురస్కారోత్సవం అవార్డు తీసుకోవటం జరిగింది దీనికి చీఫ్ గెస్ట్ తెలుగు సాంస్కృతి అకాడమీ చైర్మన్ లక్ష్మి పార్వతి హాజరై. ఆమె మాట్లాడుతూ కవులను కళాకారులను సన్మానించుకోవడం ఎంతో ముఖ్యము వారు చేస్తున్న సాంఘికసేవలు మరియు కిషోర్ కుమార్ చర్మ వాయిద్యంపై తన యొక్క నైపుణ్యాన్ని ఎన్నో కార్యక్రమాలలో ప్రదర్శించినాడు అతని చేసిన సేవలను గుర్తించి ఈ యొక్క పురస్కారం ఇవ్వటం సంతోషకరం మీడియా ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ శ్రీనివాసరావు మాస్టర్ మోటివేటర్ షఫీ ఇంటర్నేషనల్ కళ వేదిక కత్తి మంద ప్రతాప్ ఎన్నార్టీ సొసైటీ సెక్రటరీ ఏపీ స్టేట్ మీడియా అకాడమీ బాల గంగాధర్ తిలక్ జాతీయ అధ్యక్షుడు చిలుమల్ల బాల్ రెడ్డి మరియు సాహితి వేదిక తెలంగాణ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ గౌట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ అధ్వర్య ంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ను ఆదివారం సన్మానించారు. గౌండ్ లో వాకింగ్ చేస్తూ వాకర్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ గ్రౌండ్ కి సరైన గేట్ లేక వాకర్స్ ఇబ్బంది పడుతుంటే బిఎల్ఆర్ 10 లక్షల ...మిగతా 2లో



## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు బి ఎల్ అర్

వార్త 8లో



## పేదల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి

వార్త 8లో

## రికార్డులను సక్రమంగా చేపట్టాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎరువుల షాపుల యాజమాన్యం రికార్డుల నిర్వ- హణ సక్రమంగా నిర్వర్తించాలని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయిస్ శ్రవణ్ కుమార్ ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీవెంకట రమణ ఏజెన్సీస్ ఎంబి అక్కయ్య టీఎస్ ...మిగతా 2లో



## తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:తెలుగు ప్రజలకు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగధీష్ రెడ్డి భోగి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ‘మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి అన్నారు.

## ఆటోడ్రైవర్ల రక్తదాన శిబిరం



వార్త 2లో



## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

వార్త 8లో

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## కేంద్ర మంత్రి ఆర్ కె సింగ్

### బాగ్ లింగంపల్లిలో 'వికసిత్ భారత్' సంకల్ప సభ




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' లో భాగంగా శనివారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో నిర్వహించిన సభలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము లో కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్ కె సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ దెబాశిష్ మిశ్రా, డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్ దాస్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రి సుబ్రహ్మణ్యం, స్థానిక కార్పొరేటర్ శ్రీ రవి చారి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రాంగణములో వివిధ బ్యాంకులతో పాటు 'ఉజ్జ్వల', 'ఆధార్' స్టాల్ లను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు సేవలు అందించడమే మే కాక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . ఈ సందర్భంగా 2024 కాలెండర్ తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల పై రూపొంది%శీ%చిన బుక్ లెట్ ను, గత 10 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిన సహాయంపై రూపొంది%శీ%చిన బ్రోచర్ ను కేంద్ర మంత్రి ఆర్ కె సింగ్ ఆవిష్కరించారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ,ముగ్గుల పోటీలు






**కోదాడ అక్షిత ప్రతినిధి**

నూతనంగా ఎన్నికైన కోదాడ వాసవి క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం శనివారం స్థానిక కాశీనాథం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ గవర్నర్ రాచర్ల కమలాకర్, కోశాధికారి కలకోట లక్ష్మయ్య హాజరై నూతన కమిటీ అధ్యక్షులు వంగవీటి. నాగరాజు, సెక్రటరీ చిత్తలూరు.భాస్కరరావు,కోశాధికారి వెంపటి ప్రసాద్ ల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ వాసవి క్లబ్ ను సేవా కార్యక్రమల్లో అగ్రస్థానంలో నిలపాలి అన్నారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఐపీసీ లు. పబ్బా. గీత, గరినే శ్రీనివాసరావు, చల్లా విజయ్ శేఖర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ జగిని ప్రసాద్, బోనాల.సైదారావు,యదా రాణి, రిజియాన్ చైర్మన్ చల్లా లక్ష్మి నర్సయ్య, జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్ బాబు, ఆర్ స్.పైడిమర్రి సతీష్, అర్ఇసి బండారు. శ్రీనివాసరావు, సేకు శ్రీనివాసరావు,సేకు. రమేష్, పత్తి నరేందర్, గుడుగుంట్ల సాయి వాసు నారాయణ,పందిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# ఆటోడ్రైవర్ల రక్తదాన శిబిరం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గత నెల 9న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడిందని నిరసిస్తూ శనివారం స్థానిక జ్యోతి హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఆటో డ్రైవర్ల ఆదాయం రోజుకు 1000 నుంచి 1500 రూపాయలు ఉండేది అది నేడు మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వల్ల 200 రూపాయలు 300 చేరిందని అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు నిరసనలు చేపట్టారన్నారు. మహాలక్ష్మి పథకం అమలు చేసి 36 రోజులు గడుస్తున్నా 70 శాతం ఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నెలకు 15,000 రూపాయల జీవనభృతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతపల్లి లలిత, కాలనీ కౌన్సిలర్ సాదినేని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్గొండ జిల్లా అధ్యక్షులు వాజిద్ భాయ్, ప్రధాన కార్యదర్శి పర్వేజ్, మిర్యాలగూడ పట్టణ ఆటో అధ్యక్షులు మహిమూద్, రమేష్ బాబు, భాష, అంజద్, నసీర్, హమీద్, అజీమ్, నాగార్జున, వెంకటాద్రి, నరేష్, అనిల్, మధు, సంతోష్, రాందాస్ ఆటో డ్రైవర్లు, ఓనర్లు కార్మికులు పాల్గొన్నారు.

# రికార్డులను సక్రమంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

మార్కఫెడ్,విశ్వామిత్ర కెమికల్స్,మణికంఠ, ఫెర్టిలైజర్స్ షాప్ లను ఆకస్మికంగా శనివారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్(ఎఫ్ఐ విఇఎస్ ) యాప్ లో భాగంగా రికార్డులను పరిశీలించి నివేదికను, ఆన్లైన్లో సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ కమిషనర్ లాగిన్ లో ఈ యాప్ పొందు-పరిచారని, వారంలో రెండు రోజులపాటు 5 షాపులను సందర్శించి రికార్డులను పరిశీలించి, వాటి వివరాలను యాప్ లో నమోదు చేయాలని సూచించారని,అందులో భాగంగానే రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజూ స్టాకు వివరాలను నమోదు చేసుకోవాలని. అధికారులు విధుల నిర్వహణలో అలసత్యం వహించవద్దని కోరారు. ఈపాస్ ద్వారానేఎరువులు, యూరియా విక్రయించాలని సూచించారు. అమ్మకాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. తనిఖీల్లోమండల వ్యవసాయ అధికారి మిర్యాలగూడ డీ. సైదా, వ్యవసాయ విస్తర్ణధికారి ఎసైదులు, క్లస్టర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలు సొంత డబ్బుతో గౌండ్ ముందు కాకతీయ కళా తోరణం ఏర్పాటు చేసి గేట్ పెట్టించారని అన్నారు. అనంతరం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ తో ఇక్కడి వాకర్స్ తో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. బిఎల్ఆర్ బ్రదర్స్ చేసిన ఎన్నో కార్యక్రమాలు ఇక్కడి నుంచే ప్రారంభించానని గ్రౌండ్ కు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము ఎప్పుడూ ముందుంటామన్నారు . కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# విజయవాడ హైవేపై భారీ రద్దీ



## సొంతూళ్లకు బయలదేరిన వందలాది వాహనాలు

## ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల పడిగాపులు

## వరుసగా రెండోరోజూ తప్పని చిక్కులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంక్రాంతి పండక్కి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. తెలంగాణ కంటే..ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పండగ భారీ స్థాయిలో జరుపుకుంటారు. ఎక్కడున్న కుటుంబ సభ్యులు అందరూ.. ఈ పండక్కి కలుసుకుని ఘనంగా జరుపుకుంటారు. పండక్కి వచ్చే జనాలతో ఏపీ గ్రామాలు కలకళలాడుతాయి. హైదరాబాద్ లో ఏపీ ప్రజలు పెద్ద సంఖ్యలోనే ఉంటారు. దీంతో పండక్కి సొంతూరుకు బయల్దేరి వెళ్తున్నారు. వరుసగా శుక్ర,శనివారాల్లోనూ నగరం నుంచి ఏపీకి వెళ్లే వాహనాలతో హైవేలపై వాహనాల రద్దీ నెలకొంది. దీంతో టోల్‌గేట్ల వద్ద పెద్ద ఎత్తున వాహనాలు బారులు తీరడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంక్రాంతి పండగ సెలవులు కావడంతో ప్రజలు సొంతవూర్లకు పయనమ వుతుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భాగ్యనగరం నుంచి గ్రామాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లడంతో ఎక్కడికక్కడ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తాయి. దీనికితోడు ఉదయం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాలకు వేల సంఖ్యలో వెళ్తున్న వాహనాలతో రద్దీ వాతావరణం కనిపిస్తోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై నల్గొండజిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ దగ్గర వరుసగా మూడ్రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగడంతో రద్దీ చాలా పెరిగిపోతుందని వాహనదారులు చెబుతున్నారు. ఒకవైపు సొంత వాహనాలున్న వారు, మరోవైపు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంది. శనివారం మకర సంక్రాంతిని కుటుంబసభ్యులతో జరుపుకోవాలని ఇళ్లకు పయనమ వుతున్నారు. ఈ నేపథ్యంలో ఓవైపు నగరం ఖాళీ అవుతుంటే.. పండక్కి గ్రామాలకు వెళ్లేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై అర్ధరాత్రివరకు వాహనాల జాతర నెలకొంది. సంకాంత్రి సెలవులు రావడంతో.. హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు ప్రయాణికులందరూ ఒకేసారి తరలివెళ్తున్నారు. రాజధాని నుంచి వచ్చే వాహనాలు యాదాద్రి భువనగిరిజిల్లా పంతంగి టోల్‌ప్లాజావద్ద బారులు తీరుతున్నాయి. ఖమ్మం, భద్రాది, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం వైపు వేళ్లే వాహనాలన్నీ ఈ టోల్ ప్లాజా మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. సాధారణ రోజుల్లో విజయవాడ వైపు వేల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. వీటిలో కార్లు అధికంగా ఉన్నాయి. వాహనచోదకులు టోల్ చెల్లించడానికి సుమారు అరగంటసేపు వేచిచూడాల్సి వచ్చింది. పోలీసులు జోక్యం చేసుకొని టోల్ చెల్లింపు కేంద్రాలను ఎక్కువగా తెరిపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పండక్కి రెండు రోజుల ముందే సొంతూళ్లకు పయనమవడంతో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. మరీ ముఖ్యంగా.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ఉదయం నుంచే తీవ్రంగా ట్రాఫిక్ రద్దీ నెలకొంది. పెద్దసంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో ప్రజలు రోడ్డు దాటేందుకు సైతం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద వాహనాలు బారులుతీరాయి. టీఎస్ ఆర్టీసీ సంక్రాంతికి అదనపు వడ్డన లేకుండా సాధారణ చార్జీలతో ప్రత్యేక బస్సులు నడుపుతుండడంతో ఎక్కువ మంది ఆ బస్సుల్లోనే వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు. మహిళలకు ఫ్రీ కావడంతో రద్దీ పెరిగింది. ఏపీఎస్ ఆర్టీసీ నడుపుతున్న ప్రత్యేకబస్సుల్లో 50శాతం అధిక చార్జీ వసూలు చేస్తుండడంతో ఏపీవాసులు సైతం హైదరాబాద్ నుంచి సొంతూరికి వెళ్లడానికి టీఎస్ ఆర్టీసీ బస్సులకే ప్రాధాన్యమిస్తున్నారు.గడిచిననాలుగు రోజుల్లో టీఎస్ ఆర్టీసీ ఏపీ, తెలంగాణల్లోని పలు జిల్లాలకు 2,700కు పైగా ప్రత్యేక సర్వీసులను నడిపింది. రద్దీ పెరిగితే మరిన్ని అదనపు బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇక.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎంజీబీఎస్‌లో ప్రయాణికుల రద్దీ తీరును, ప్రత్యేక బస్సులను టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సూచనలు, సలహాలు స్వీకరించారు.

# గరిడేపల్లిలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి సన్మానిస్తున్న గరిడేపల్లి కాంగ్రెస్ నాయకులు



గరిడేపల్లి అక్షిత న్యూస్.

కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తం పద్మావతి రెడ్డిని శనివారం గరిడేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిడేపల్లిలోని పొనుగోడు రోడ్డులో కోదాడ శాసనసభ్యురాలు కెప్టెన్ నలమాద ఉత్తమ్ పద్మావతికి శుభాకాంక్షలు తెలియజేశారు.గరిడేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఉత్తం పద్మావతిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం రమేష్, పొనుగోడు ఎంపిటిసి మేళ్లచెరువు వెంకటరమణ, కటికం లక్ష్మీనారాయణ, వనపర్తి గురవయ్య, కాంగ్రెస్ పార్టీ పొనుగోడు యువజన నాయకుడు బత్తిని రాంబాబు గౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్ కటకం జస్వంత్, మచ్చ హుస్సేన్ గౌడ్, నక్క వెంకన్న గౌడ్, సోమగాని వెంకన్న గౌడ్, చిలక మనోజ్, సాయి, షేక్ ఆఫ్రిద్, పాతకోటి ఇమ్మానుయేల్ తదితరులు ఉన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

చేర్యాల,(కొమురవెల్లి) జనవరి 13 అక్షిత ప్రతినిధి:

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో దేవాలయ కమిటీ చైర్మన్ పర్బాటకం లక్ష్మారెడ్డి అధ్యక్షతన జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకమండలి. ఈ సమావేశంలో ధర్మశాల నిర్మాణం, జాతర ప్రదేశంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం, పార్కింగ్ స్థలాల్లో లైటింగ్ ఏర్పాట్ల చర్యలు, డ్రింకింగ్ వాటర్ ఏర్పాట్లు, నాయి బ్రాహ్మణులకు డ్రెస్ కోడ్ ఏర్పాట్లపై మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయుట, మహా మండపంలో హుండీల ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాట్లతో పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, బోయిని సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ముత్యాల దామోదర్, బచ్చలి శ్రీనివాస్, చిరు మల్ల నర్సింలు, చీపురు బిక్షపతి, కాయిత మోహన్ రెడ్డి, గుడ్డం వీరభద్రప్ప, పత్య శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, కామెడీ రమణారెడ్డి, చీపిరి కిరణ్ కుమార్ యాదవ్, బంధురు మధుసూదన్, కే అంజయ్య యాదవ్, దేవాలయ అర్చకులు, ఒగ్గు పూజారులు, నహీ బ్రాహ్మణులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పతంగులు ఎగరేసేప్పుడు జాగ్రత్త

## ప్రజలకు విద్యుత్

# సీఎండీ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేయడం ఆనవాయితీ. అయితే, పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ పరిధిలో ఓ బాలుడు పతంగులు ఎగరేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి షాక్ కు గురై ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైదానాలు, సువిశాల ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయాలని.. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గాలిపటాలు ఎగరెయ్యోద్దని హెచ్చరించారు.

# విద్యార్థిని మృతి పై యాజమాన్యాన్ని కస్టడీలో విచారించాలి.విద్యార్థి సంఘాలు డిమాండ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హన్మకొండ: ఎస్సార్ యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్‌సెకండ్ ఇయర్ విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హన్మకొండ నయింనగర్ లో ఎస్సార్ యూనివర్సిటీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు రాచకొండ రంజిత్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సార్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని దీప్తి మృతికి యాజమాన్యమే కారణమని అన్నారు. ఎస్సార్ యూనివర్సిటీ యాజమాన్యానికి ఫీజుల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల యోగక్షేమాల మీద లేదన్నారు. యూనివర్సిటీలో చనిపోయిన విద్యార్థిని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో వదిలేసి వెళ్లిన తీరు చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. తక్షణమే ఎస్సార్ యూనివర్సిటీ యాజమాన్యంని కస్టడిలోకి తీసుకొని విచారణ చేసి



యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి దీప్తి కుటుంబాన్ని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముషారఫ్, మహేష్, డింపు, ఆదిత్య, ప్రవీణ్, రత్నాకర్, శేఖర్ పాల్గొన్నారు.

# -ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజాభవన్

### -ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుడినవుతా
### -నిరుద్యోగులకు అండగా ఉంటా
### -నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
### ప్రజాభవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కామెంట్స్
### ప్రజాభవన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, అక్షిత ప్రతినిధి :**

మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే అధికారిక నివాసం ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ను శనివారం ఉదయం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. తొలుత ప్రజాభవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించారు. ప్రజాభవన్ ప్రారంభోత్సవం సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాయం వెంకటేశ్వర్లు అభిమానులు తరలి రావడంతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు జనసంద్రంతో కిక్కిరిసిపోయాయి. ప్రజాభవన్ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, సహకరించిన అఖిలపక్ష నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కాకుండా ప్రతి ఒక్క కుటుంబంలో సభ్యునిగా అండగా ఉంటానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ



అందజేస్తామని అన్నారు. తన జీవితమంతా పినపాక నియోజకవర్గంతో ముడిపడి ఉందన్నారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో పోరాటలలో పాల్గొన్నానని, మూడు సార్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లా లోని ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ల సహాకారంతో, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులను దశల వారీగా నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తానని అన్నారు. ప్రజాభవన్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజాభవన్ లో నేరుగా తనని కలిసి తమ సమస్యలు తెలిపితే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత నాయకులు పెట్టిన విధంగా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టవద్దని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టవద్దని గౌరవంగా, హుందా తనంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలిసేవిధంగా పని చేయాలని, అడ్డగోలు పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయల మంజూరు చేశారని, ఈ నిధులు అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని నిరుద్యోగు లకు కూడా అందుబాటులో ఉన్న బిటిపీఎస్, సింగరేణి, ఇతర కర్మాగారలలో ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



# అధైర్య పడకండి అండగా ఉంటా. మృతుల కుటుంబాలకు భరోసా నిచ్చిన హరీష్ రావు...



**చిన్నకోడూర్ జనవరి 13 అక్షిత న్యూస్:**

శోకసంద్రం లో ఉన్న పలువురి మృతు ల కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గం లో పలువురి మృతుల కుటుంబాలను పరారమర్శించారు చిన్నకోడూరు మండలం లోని ఓబులపూర్ గ్రామా పార్టీ అధ్యక్షుడు సతీష్ తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు, అదేవిదంగా శంకరాయ కుంట వార్డ్ మెంబర్ రాజు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నకోడూరు మండల ఈనాడు జర్నలిస్ట్ మహేష్ అన్న ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా మాచపూర్ గ్రామం లో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీష్ రావుతో మండల స్థాయి నాయకులు మరియు ఆయా గ్రామల్లోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పే బ్యాక్ సొసైటీ, జంగం ఫ్యామిలీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని రిషి గ్లోబల్ స్టడీ హాల్ నందు పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు సి హెచ్ కనకయ్య జమ్మి జైపాల్ నాగులపాటి శంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈఈ జంగం సంజీవరావు డా.వేము గంగరాజు డిఈ చింతమాల నాగేశ్వరరావు శాన్వి హాస్పిటల్ డా.శివకృష్ణ దుర్గా విరించి హాస్పిటల్ డా.కిరణ్ కుమార్ హాజరై పే బ్యాక్ సొసైటీ మరియు జంగం ఫ్యామిలీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే బ్యాక్ సొసైటీ– జంగం ఫ్యామిలీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల విద్య కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయమని ముఖ్యంగా విద్యతోనే సామాజిక సమాజ అభివృద్ధి సాధ్యమని ఆ దిశగానే జ్యోతిబా పూలే డా.బి ఆర్ అంబేద్కర్ లు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని ఈ దేశాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అంటూ తద్వారా ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించారని అదే కోణంలో పే బ్యాక్ టూ సొసైటీ – జంగం ఫ్యామిలీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు కర్లపూడి నవీన్ జంగం జయకర్ బి మోహన్ జి.సాయిబాబు నిమ్మతోట రవీందర్ రెంటాల భరత్ కందుల విజయ్ తోటమళ్ల రామకృష్ణ మిల్కిరాజ్ రవి కనకరాజు జంగం రాజు దమళ్ళ సత్యనారాయణ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అడేగామ కే లో రాములోరి అక్షింతల పంపిణీ







**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

రామచంద్ర స్వామిలోని సద్గుణాలు అందరి మధ్యలో నిలవాలని ప్రతి ఒక్కరి హృదయం రామ నిలయం కావాలని ఇచ్చోడ మండలంలోని అడెగామ కే గ్రామంలో శనివారం అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి ఇల్లు రామాలయం కావాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అయోధ్యలో నిర్మించే రామాలయంలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట రోజు ప్రతి ఒక్కరు దీపావళి పండుగ జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం రామచంద్ర రెడ్డి చెన్నాల మహేందర్ రెడ్డి వెంకటరమణారెడ్డి అభిలాష్ మహిళలు పాల్గొన్నారు.

# డాక్టర్ నరేష్ జాదవ్ కి ఎమ్మెల్సీ పట్ట... తెలంగాణ క్యాబినెట్ మంత్రి పదవి కి చోటు..!!







**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

అదిలాబాద్ జిల్లా నుండి డాక్టర్ నరేష్ జాదవ్ అన్న గత 20 సంవత్సరాల నుండి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీలో, మరియు ఉస్మానియా యూనివర్సిటీలో గిరిజన విద్యార్థి సంఘం నాయకునిగా రాష్ట్రస్థాయిలో అనేక విద్యార్థి సంఘాలతో కలిసి విద్యార్థుల సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి మరియు నరేష్ అన్నకు అన్ని జిల్లాల్లో యువకులతో, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ముఖ్యంగా లంబాడి కమ్యూనిటీ సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. నరేష్ అన్న అదిలాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఒక సైనికుడు లా పనిచేసిన వ్యక్తి మరియు 2014లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి రెండవ స్థానంలో ఓట్లు సాధించారు. మరియు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి సెక్రటరీగా, ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్ గా జిల్లాల్లో, రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలందరికీ సుపరిచితులు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నరేష్ అన్నకు అన్యాయం జరిగింది. మరియు ఈసారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో దాదాపు 50 నియోజకవర్గాలలో లంబాడీలు భారీ ఎత్తున ఓట్లు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించారు. కాబట్టి రాబోయే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకోవాలంటే రాష్ట్ర క్యాబినెట్లో లంబాడీలకు సముచిత స్థానం కల్పించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉన్నది గతంలో తెలుగుదేశం పార్టీ గాని, కాంగ్రెస్ పార్టీ గాని, టిఆర్ఎస్ పార్టీగాని లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి లంబాడీలకు రాజకీయంగా తగిన స్థానం కల్పించినారు గతంలో టిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు కేవలం లంబాడీ కమ్యూనిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చింది. కానీ ఈసారి లంబాడీలు భారీగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నందు వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మరియు కాంగ్రెస్ పార్టీలో నరేష్ జాదవ్ అన్న సరియైన వ్యక్తి అతనికి ఎమ్మెల్సీ ఇచ్చి రాష్ట్ర మంత్రి మండలి లో తగిన స్థానం కల్పిస్తే లంబాడి కమ్యూనిటీకి తగిన గుర్తింపు ఉండి రాబోయే రోజుల్లో లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లంబాడిలు ఓట్లు వేస్తారు. నరేష్ అన్న అన్ని కులాలు మరియు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అందరితో మమేకమై ఉండే సాధారణ వ్యక్తి, ఇలాంటి ఉన్నత విద్యావంతుడికి అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతమై రాష్ట్రంలో గిరిజనులలో అత్యధిక శాతం జనాభా ఉన్న లంబాడీ కమ్యూనిటీ కు తగిన గుర్తింపు ఇచ్చినట్టు ఉంటుంది. లేకపోతే లంబాడి ఓట్లతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ లంబాడి కమ్యూనిటీ ఆత్మగౌరవాన్ని భంగపరిచి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

# సన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు







**కోదాడ అక్షిత ప్రతినిధి**

సనా ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత గొప్పతనం ఆయన ఆశయాలు ఆయన మార్గాలను అనుసరించి యువత అందరూ ప్రశాంతమైన మనసుతో తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్ ప్రిన్సిపాల్ బి ఆర్ సి హెచ్ ఎస్ నాగప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ మేకల రామారావు వివిధ విభాగ అధిపతులు మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: ఆడే గజేందర్

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

బోథ్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మారుమూల ఆదివాసి గ్రామాలకు రోడ్డు, తాగునీరు, విద్యుత్ , పోడు భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ భోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడేగజేందర్....తెలియజేశారుబజార్హత్నూర్ మండలం గిరిజయి గ్రామం సమస్యల్లో చిక్కుకొని ఉందని తెలుసుకొని ప్రధానంగా రోడ్డు సౌకర్యం, పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు బోరు బావులు తవకుండా అడ్డుకుంటున్నారని తెలుసుకొని వారి సమస్యల త్వరలోనే తీరుస్తానని హామీ ఇచ్చారు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తానని గిరిజాయి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాన్ పల్లి శేఖర్, రాజు, రమణ, నందు, శ్రీనివాస్, రాంసింగ్, మురళి గ్రామ పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా తుడుందెబ్బ అధ్యక్షులు గా బంగారు సాంబయ్య

**తాడ్వాయి, అక్షిత ప్రతినిధి**



ములుగు జిల్లా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన బంగారు సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఆదివాసి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా నూతన కమిటీని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ అధ్వర్యంలో ఎన్నిక జరిగింది ములుగు జిల్లా అధ్యక్షులుగా బంగారి సాంబయ్య ప్రధాన కార్యదర్శిగా వట్టం రామకృష్ణ ఉపాధ్యక్షులుగా సిద్దబోయిన నవీన్ కార్యదర్శిగా అల్లం రాకేష్ సాంస్కృతిక కార్యదర్శిగా కల్తీ సురేష్ ను ఎన్నిక చేయడం జరిగింది ఈ తుడుం దెబ్బ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఆదివాసి హక్కుల చట్టాలు సాంస్కృతి సాంప్రదాయాలు విద్యా ఉద్యోగ ఉపాధి జల్ జంగల్ జమీన్ కోసం నిస్వార్ధంగా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా సాంబయ్య జాతి కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని,నా ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పదవి నాగేశ్వరరావు దొర మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య కిరణ్ రమేష్ శ్రీను వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే చర్యలు తప్పవు..ఎస్సై షేక్ మస్తాన్

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**



కరెంట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే చర్యలు తప్పవు అనిపసర ఎస్సై షేక్ మస్తాన్ హెచ్చరించారు. శనివారం మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్ లతో పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశం లో ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ కొందరు కరెంట్ తీగలు , ఉచ్చులు అమరుస్తున్నారు అని ఈ విషయం తమ దృష్టి కి వచ్చిందని.. వీటి వాళ్ళ మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని , ముఖ్యంగా రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదు అని , దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై మస్తాన్ చెప్పటం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి

**చేర్యాల,జనవరి 13 అక్షిత ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ శివారులో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి (43) శనివారం చేర్యాల పట్టణానికి వచ్చి సంక్రాంతి పండుగ పిండి వంటల సామాగ్రి తీసుకొని తన దగ్గరి బంధువు అయినా మృతురాలి అన్న తో కలిసి టీవీ ఎస్ ఎక్సెల్ మోపెడు బండిపై తన గ్రామానికి తిరుగు ప్రయాణంలో పట్టణ శివారులో రహదారి పనులు చేస్తున్న క్యాటర్ పిల్లర్ (రోడ్డు పనుల్లో భాగంగా కంకర నేర్పే వాహనం) పనులు చేస్తుండగా వెనకాలనే ఎక్సెల్ బండిని నిలుపుకొని ఉన్నారు. క్యాటర్ పిల్లర్ నడుపుతున్న డ్రైవర్ ఆ జాగ్రత్త వల్ల వెనుకకు ఒకసారిగా రావడంతో మహిళపై కి టైరు దూసుకెల్లడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందగా,మృతురాలి అన్నకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల,జనవరి 13 అక్షిత ప్రతినిధి:**



సంక్రాంతి వేడుకల సందర్భంగా జనగామ నియోజకవర్గంలోని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట మండల ప్రజలందరికీ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. తెలుగువారు జరుపుకునే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా సకుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాలను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.

# చక్రధారి చైతన్యమాసపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్మన్:



**అక్షిత చిట్యాల:**

చక్రధారి చైతన్యమాసపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. చక్రధారి చైతన్యమాసపత్రిక.స్టాప్ రిపోర్టర్ తాడూరు చంద్రం,బెల్లీ యాదయ్య, గుంటోజి.శ్రీనివాసాచారి,గంట శ్రీనివాస రెడ్డి ,ఖమ్మం పటి నరసింహ,దుడ్డు శ్రీకాంత్ ,కన్నెబోయిన శ్రీను, ఖమ్మం పటి పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేటజిల్లా ప్రజలు బోగి, మకర కనుమ (సంక్రాతి ) పండుగలను కుటుంబ సమేతంగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**జడ్పిటిసి పుల్లెంల సైదులు**

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

మండల ప్రజలు బోగి, మకర కనుమ సంక్రాతి పండుగలను కుటుంబ సమేతంగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని మాడుగుల పల్లి మండల జడ్పిటిసి పుల్లంల సైదులు ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లేవారు రోడ్డుపై కార్లలో వెళ్తారు కాబట్టి మనం రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా చూసుకొని వెళ్లాలని అన్నారు.



# సమాజంలో ఆర్యవైశ్యుల సేవలు మరువలేనివి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి....**

సమాజంలో ఆర్య వైశ్యులు చేస్తున్న సేవలు మరువలేనివని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు శనివారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతి ప్రధానం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు . అనంతరం మండల ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి నేటి వరకు సమాజంలో ఆర్యవైశ్యులు పేద ప్రజలకు సేవలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యులకు ఉన్నటువంటి స్థలం చుట్టూ ప్రహరీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి సత్యనారాయణ పాలవరపు సంతోష్ గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి వెంకన్న మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ తల్లాడ కేదారి బండారు దయాకర్, సామా వెంకన్న, తల్లాడ శ్రీను ఓరుగంటి సుభాష్ బుద్ధ వీరన్న తల్లాడ కేదారి సర్పంచ్ అనూక్ రేతినేని శ్రీనివాస్ మడ్డి కృష్ణమూర్తి గంగరాజు యాదవ్ రాంబాబు నరేష్ అక్కినపల్లి రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ జావిద్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సంక్రాంతి పండుగను సిరిసంపదలతో కనువిందుగా కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని వారు అకాంక్షించారు.

# జాతీయ సేవా రత్న" పురస్కారానికి ఎంపికైన ఆణిముత్యం వరుకోలు రాజలింగం




**చిన్నకోడూర్ జనవరి 13 అక్షిత న్యూస్:**

సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలం, రామనిపట్ల గ్రామానికి చెందిన, విద్యావేత్త, ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ (భర్త), ప్రముఖ సంఘ సేవకులు వరుకోలు రాజలింగం "జాతీయ సేవ రత్న-2024" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ (%దీ.ూ.ూ%.) జాతీయ అవార్డు కమిటి వారు ప్రకటించారు, అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు %దీ.ూ.ూ%. జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వెల్లడించి ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ కార్యాలయంలో అందజేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కవులు కళాకారులు, రచయితలు స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖ సంఘ సేవకులకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో ఈ సంవత్సరం 11 ఫిబ్రవరి 2024న నిర్వహించనున్న బహుజన రైటర్స్ ఏడవ సౌత్ ఇండియా కాన్ఫరెన్సో ఈ సేవారత్న పురస్కారాన్ని వరుకోలు రాజలింగంకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600కు పైగా ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్ లో హాజరవుతున్నారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఎంత గొప్పగా జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సేవకు మారుపేరుగా వరుకోలు రాజలింగం చెప్పవచ్చుని అన్నారు. ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికే కాకుండా రక్తదానం, సేంద్రీయ వ్యవసాయం, రైతులకు న్యాయసలహాలు తదితర ఎన్నో అంశాల్లో తన సేవానిరతిని వరుకోలు రాజలింగం చాటుకున్నారు. నిరుపేదలు ఎందరికో చదువు చెప్పించారు. వారిని ప్రయోజకులుగా చేశారు. అంతేకాక తన శ్రీమతిని సర్పంచ్ గా గెలిపించుకొని ఆమె పేరిట కూడా తాను ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టారు అని సంబోదించారు.

# విద్యుత్తు తీగలున్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరేయొద్దు

## లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచందర్

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**

సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగరేసే క్రమంలో పిల్లలు పెద్దలు జాగ్రత్తగా ఉండాలని లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచందర్ కోరారు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గాలిపటాలు ఎగరేసే సందర్భాలలో మాంజా దారం విద్యు త్ లైన్లకు చిక్కుకొని విద్యుదాఘాతాలు జరుగుతుంటాయని, విద్యుత్ తీగలు, సెల్ టవర్లు ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగురవేయవ ద్దని, విద్యుత్ వైర్లకు పతంగులు చిక్కుకుంటే స్తంభాలపైకి ఎక్కి తీసే ప్రయత్నం చేయవ వద్దు రోడ్డు వెంట పరుగులు తీస్తూ పతంగులు పట్టుకోవద్దని మనవి పెద్దలు పిల్లల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి కుటుంబ సభ్యులతో అందరూ సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని అందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని రామ్ చందర్ తెలిపారు.



# జనగామ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..!

## జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి :**

జనగామ నియోజకవర్గ ప్రజలందరికి శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి , సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా సకుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# పేదల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

పేదల సమస్యలపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శనివారం వరంగల్ గొర్రెకుంట భూ పోరాట కేంద్రంలో పేదల భూ పోరాటానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు దాటినా నిరుపేదలు కూడు, గూడుకు నోచుకోవడం లేదన్నారు. నేటికీ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆశ చూపి మోసం చేసిందని, గుడిసెవాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వడంలో తాత్సారం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఇండ్ల పట్టాలు ఇచ్చి, పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూపోరాటాల సందర్భంగా పేదలపై అక్రమ కేసులు బనాయించారని,ఆ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గుండె బద్రి అద్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాష్ మియా, కార్యవర్గ సభ్యులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, సంగి ఎలేందర్, గుంపెల్లి మునీశ్వరుడు, జిల్లా నాయకులు కందిక చెన్నకేశవులు, జన్ను రవి, బానాల మహేష్,కోరుకంటి రమేష్,బానాల రమ్మి,జన్ను రోజా, ఇనుగాల శ్వేత, ఉషా, మమత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు బి ఎల్ అర్



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామానికి చెందిన గుండ్రెడ్డి శిరీష జాన్ రెడ్డి గతంలో ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో శిరీష తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం రోజు ఉరి వేసుకొని అక్కడికక్కడే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి మృతదేహాన్నికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలు కు ఒక కూతురు ఒక బాబు ఉన్నారు ఆయన వెంట జడ్పిటిసి పుల్లెంల సైదులు, సర్పంచ్లు మంగ యాదయ్య, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్, అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మోహన్, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నిరంజన్ , బొప్పన లక్ష్మయ్య,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం 47వ వార్డు ఇస్లాంపురలో మునిసిపల్ కౌన్సిలర్ ఎంఏ.ఘని ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బహుమతులను ప్రధానం చేశారు. పోటిల్లో సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి 5తులాల వెండి, రెండో బహుమతి 4 తులాల వెండి, మూడో బహుమతి పట్టు చీర, నాలుగో %తీ%బహుమతి రాగి బిందె, ఐదో బహుమతి చీర అందా జేశారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను సీనియర్ సిటిజెన్స్, ఇస్లాంపుర యూత్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరు బాలు, నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ షేక్ జావెద్, మాజీ కౌన్సిలర్ ఎ. గిరిధర్, షేక్ అహ్మద్, పాషాభాయి, అల్తాఫ్, అఫ్రోజ్, పర్వీజ్ అరుణ్, కలీం, ముజీబ్, హమీద్, ఫెరోజ్, రహీం షేక్, డైమండ్ అశోక్, మొయిజ్ లు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించిన కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శనివారం రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ లోని కమ్యూనిటీ హాలు ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు హాజరై, రంగవల్లులతో వేసిన ముగ్గులను తిలకించి, ముగ్గుల పోటీలలో పాల్గొని, గెలిచిన విజేతలకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ చే బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కేశం పుణ్యవతి, రఫియా బేగం, సంగీత, సునీత, షాహిజా, లక్ష్మమ్మ, రమాదేవి, రేవతి, జి. లక్ష్మమ్మ, సుజాత, లావణ్య, పూజిత, సునీత, సరిత, మమత, శ్వేత, మాధవి, నీలం రాము, కేశం కుమార్, నీలం లక్ష్మణ్, మొహ్మద్ ఖాసీం, యాదగిరి, శ్రీను, శ్రీకాంత్, రాజు, నగేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలబడదాం

## -ఇజ్రాయిల్ అమెరికా యుద్ధ ఉన్మాదాన్ని ఖండిద్దాం

## -సిసిఏ కార్యక్రమంలో ప్రముఖులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఇజ్రాయిల్ అమెరికా దేశాలు పాలస్తీనా ప్రజల పైన చేస్తున్న యుద్ధ ఉన్మాద దాడులను ఖండిస్తూ సిసిఏ ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సీసీఏ ప్రతినిధులు వామపక్ష పార్టీలు వివిధ ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు అభ్యుదయవాదులు పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీసీఏ ప్రతినిధులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ డాక్టర్ రవీంద్రనాథ్ రవి మారుత్ రెహానా బేగం కాకి భాస్కర్ విజయ్ శేషగిరిరావు బండారు రమేష్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ పొన్నం వెంకటేశ్వరరావు సిపిఐ యం యల్ నాయకులు పాముల మోహన్ రావు తదితరులు ప్రసంగించారు. ఇజ్రాయిల్ అమెరికాలు పాలస్తీనా లోని గాజా ఇతర ప్రాంతాల పైన చేస్తున్నటువంటి దాడుల వలన పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని వాపోయారు. పౌర స్థావరాల పైన సైతం దాడులు జరగడం వలన అనేకమంది పౌరులు చనిపోతున్నారని పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరుగుతోందని తెలిపారు. పసిపిల్లలు వృద్ధులు మహిళలు నిస్సహాయక స్థితిలో చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి హెచ్చరికలను ప్రపంచ దేశాల సూచనలను పరిగణలోకి తీసుకోకుండా అమెరికా ఇజ్రాయిల్ దుర్మార్గంగా పాలస్తీనా పైన యుద్ధాన్ని చేస్తున్నాయని అన్నారు. ఈ యుద్ధ ప్రభావం కేవలం పాలస్తీనా వరకు మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభావాన్ని చూపిస్తుందని ఆర్థికంగా కూడా చాలా నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ ఉన్మాదాన్ని ప్రపంచంలోని ప్రజాస్వామిక వాదులందరూ నిరసించాలని కోరారు. పాలస్తీనా ప్రజలకు ప్రపంచ ప్రజలు సంఘీభావంగా నిలబడాలని వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు. అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ దేశాలు అమెరికా ఇజ్రాయిల్ పైన ఒత్తిడి పెంచి యుద్ధ ఉన్మాదాన్ని ఆపేలా చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఏ) ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు అండగా సంఘీభావ మానవహర కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘ నాయకులు గోకినపల్లి వెంకటేశ్వర్లు యర్రా శ్రీనివాసరావు సింగు నరసింహారావు పోటు కళావతి ఆవుల అశోక్ ఝాన్సీ మాదినేని రమేష్ మెరుగు సత్యనారాయణ జి.రామయ్య ఆకుల గాంధీ ఆజాద్ మస్తాన్ వెంకటేష్ మురళీ యస్ యం.రఫీ షేక్ మతీన్ పిన్నింటి రమ్య ఆర్ ప్రకాష్ సమీ వసామా తదితరులు పాల్గొన్నారు.

